రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

ఐదు గ్యారంటీలపై గుండ్లపోచంపల్లిలో అవగాహన

మాట్లాడుతున్న లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి

మేడ్చల్, డిసెంబర్ 27. ప్రభాతవార్త : గుండ్లపోచంపల్లి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన ఐదు గ్యారంటీలపై నిర్వహించే ప్రజా పాలనపై అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వయించారు. నేటి (28వ తేది) నుండి జనవరి 6వ తేదీ వరకు ప్రభుత్వం చేపట్టే ప్రజా పాలన కార్యక్రమానికి మున్సిపాలిటిలోని 15 వార్డుల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశామని ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రాములు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకుని ధరఖాస్తు చేసుకోవాలని కోరాడు. మున్సిపల్ వైస్‌చైర్మన్ ప్రభాకర్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్, డిసెంబర్ 27, (ప్రభాతవార్త) : తెలంగాణరాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని బుధవారం షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రిని శాలువతో సత్కరించి స్వీట్‌బాక్సును గిఫ్ట్‌గా అందజేశారు. అనంతరం వారు ఇరువురు పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గురించి చర్చించుకోవడం జరిందని ఎమ్మెల్యే మీడియాకు వివరించారు. అదేవిధంగా షాద్‌నగర్ నియోజకవర్గంలోని రహదారులకు మహర్దశ కల్పించే విధంగా మంత్రితో చర్చించినట్లు ఆయన తెలిపారు.

ఇది ప్రజా ప్రభుత్వం

సమావేశంలో మాట్లాడుతున్న అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

వికారాబాద్,డిసెంబర్ 27, ప్రభాతవార్త: ఇది ప్రజా ప్రభుత్వం అని, అధికారులు ప్రజలతో మమేకమై వారి పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హులకు అందేలా చూడాలని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. ఈ నెల 28 నుంచి జనవరి 6 వరకు ప్రజా పాలన కార్యక్రమం క్రింద అభయహస్తం ఆరు గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణపై శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ వికారాబాద్ నియోజకవర్గ స్థాయి అధికారులకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం దిశా నిర్దేశం సమావేశాన్ని ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ పాలనలో మాదిరి అధికారులు అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని అధికారులను హెచ్చరించారు. సీఎం సొంత జిల్లా, తన జిల్లా ఒక్కటే అయినందున అధికారులు సమన్వయంతో పని చేస్తేనే వికారాబాద్ జిల్లా ఊహించని రీతిలో అభివృద్ధి చెందుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమాన్ని పగడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. వారం రోజుల పాటు కొనసాగే ప్రజా పాలన కార్యక్రమాన్ని అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని సూచించారు. జిల్లాలోని

ప్రజలతో అధికారులు మర్యాదగా మెలగాలి
ప్రజా పాలన కార్యక్రమం పక్కగా నిర్వహించాలి
శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్

అన్ని గ్రామాలు, మున్సిపల్ వార్డులలో 28న ఉదయం 8 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని చెప్పారు. ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారెంటీలలో 5 పథకాలైన మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, చేయూత, ఇందిరమ్మ ఇండ్ల కోసం ఈ వారం రోజుల్లో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని ఆయన తెలిపారు. ప్రజా పాలనకు దరఖాస్తులు సమర్పించేందుకు వచ్చే ప్రజలతో మర్యాదపూర్వకంగా, సున్నితంగా వ్యవహరిస్తూ దరఖాస్తులు స్వీకరించాలని సూచించారు. ప్రజా పాలన నిర్వహణపై ప్రభుత్వ సూచనలు, సలహాలు తప్పకుండా పాటించాలన్నారు. ప్రజాపాలన బృందాలు సమయ పాలన పాటించాలని, షెడ్యూల్ ప్రకారం గ్రామాలు, వార్డులకు వెళ్లాలని, ముందుగానే గ్రామాలకు వెళ్లాలని, ప్రజాపాలన నిర్వహణలో ఎలాంటి నిరక్ష్యం ప్రదర్శించవద్దని అన్నారు. గ్రామసభలు నిర్వహించే గ్రామపంచాయతీలు, మున్సిపల్ వార్డుల వద్ద తాగునీరు, టెంట్లు, క్యూలైన్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రజా పాలన సందర్భంగా మండల స్థాయి బృందాల ఏర్పాటు, గ్రామ సభ నిర్వహణపై ముందుగానే గ్రామాలలో ప్రజలకు సమాచారం అందించే విధంగా పత్రికలు, సోషల్ మీడియా, ప్లెక్సీలు, సైన్ బోర్డ్స్ తో పాటు సాటింపు వేయించి ప్రచారం చేపట్టాలని తెలిపారు. అధికారులు అలసత్వం వహించకుండా ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందేలా శ్రద్ధగా విధులు నిర్వహిస్తూ అమలు పరిచేందుకు కృషి చేయాలన్నారు. తహసిల్దార్, ఎంపీడీవోలు స్థానికప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకొని కార్యక్రమం విజయవంతమయ్యేలా చూడాలని కోరారు. గ్రామస్థాయిలో పనిచేసే అధికారులు ప్రజలు వారి దరఖాస్తులను పూరించడంలో అ ఎమానాల ఎ నివృత్తి చేస్తూ వారికి సహ కరించాలని తెలిపారు. అధికారులు ఉద్యోగ ధర్మాన్ని పాటిస్తూ ప్రజలతో మమేకమై మంచి సమన్వయంతో ప్రజలకు సేవలందించాలని ఆయన తెలిపారు.

అభయ హస్తం ఆరు గ్యారెంటీల పైన పేదలు, నిరుపేదలు, అర్హులైన ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించాలని ఆయన పేర్కొన్నారు. దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ డిసెంబర్ 28 నుంచి జనవరి 6వతేది వరకే కాకుండా.. నాలుగు మాసాలకు ఒకసారి వివిధ అంశాలపై దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి కుటుంబానికి చేరే విధంగా అధికారులు పనిచే యాలని ఆయన సూచిం చారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు రాహుల్ శర్మ, లింగ్యానాయక్, ఆర్డీవో విజయకుమారి, డిఎస్పి నర్సింలు, మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల, మున్సిపల్ కౌన్సిలర్లు సుధాకర్ రెడ్డి, సురేష్, శ్రీదేవి, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, మండలాల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

సంక్షేమ పథకాలను నిష్పక్షపాతంగా అందజేస్తాం

-షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్, డిసెంబర్ 27, (ప్రభాతవార్త) : కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు సంక్షేమ పథకాలను నిష్పక్షపాతంగా అందజేస్తుందని, ఆ పార్టీ ఈ పార్టీ అని కాదని అసలైన పేద ప్రజలకు ప్రభుత్వ లబ్ధి చేకూరేవిధంగా చూస్తామని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం షాద్‌నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజా పాలనలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అందించే 6 గ్యారంటీ పథకాలను ప్రజలకు నిష్పక్షపాతంగా అందజేస్తామని అన్నారు. నేటి నుంచి జనవరి 6వ తేది వరకు జరిగే ప్రజాపాలన కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా తగిన చర్యలు తీసుకున్నామని, ప్రతి గ్రామంలో ధరఖాస్తు కౌంటర్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని తద్వార పేద ప్రజల ధరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని ఆయన వివరించారు. సంక్షేమ పథకాలు అందించే విషయంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ స్థాయి నాయకులకు, కార్యకర్తలకు సహితం దిశానిర్దేశం చేస్తున్నామన్నారు. దరఖాస్తు చేసుకునే లబ్ధిదారులు తెల్లరేషన్ కార్డు, ఆధార్‌కార్డుల జిరాక్స్‌లు జతచేసి ఇవ్వాలని ఆయన సూచించారు. అదేవిధంగా మహాలక్ష్మీ పథకం కింద ప్రతినెల మహిళలకు 2500 ఆర్థిక సహాయం, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, రైతు భరోసా పథకం కింద రైతులకు ప్రతి ఏటా ఎకరానికి 15000 అదేవిధంగా వ్యవసాయ కూలీలకు ఏటా 12 వేల రూపాయలు, ఇందిరమ్మ ఇళ్ల పథకం ఇల్లు లేని వారికి అర్హులైన కుటుంబానికి ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం, అదేవిధంగా అమరవీరులు, ఉద్యమకారుల కోసం 250 గజాల ఇంటి స్థలం, గృహాజ్యోతి పథకం కింద పేద కుటుంబానికి ప్రతి నెల 200 యూనిట్ల ఉచిత విద్యుత్, చేయూత పథకం కింద రూ.4000 రూపాయల ఫించన్, దివ్యాంగులకు 6000 ఫించన్ పొందేందుకు పూర్తిస్థాయిలో ప్రజా పాలన దరఖాస్తులు రూపొందించబడ్డాయని ఆయన మీడియాకు వివరించారు. ప్రజా పాలనకు సంబంధించి గ్రామాల్లో కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన సూచించారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాబర్‌ఖాన్, పట్టణ అధ్యక్షుడు చెన్నయ్య, ఫరూఖ్‌నగర్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ సిద్దార్థ, బసవప్ప, సింగారం దర్శన్, జగదీశరప్ప, మురళీమోహన్, శ్రీను నాయక్ తదితరులు ఉన్నారు.

ప్రజా పాలన నోడల్ అధికారిగా ఈ.శ్రీధర్

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్,డిసెంబర్ 27 ప్రభాతవార్త : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమం అమలు తీరును జిల్లా స్థాయిలో పరిశీలించేందుకు వీలుగా సీనియర్ ఐ.ఏ.ఎస్ అధికారులను నోడల్ ఆఫీసర్లుగా నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతి కుమారి బుదవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో భాగంగా రంగారెడ్డి జిల్లా నోడల్ అధికారిగా సీనియర్ ఐ.ఏ.ఎస్ అయిన ఈ. శ్రీధర్‌ని నియమించారు. ఉభయ జిల్లాలో ప్రజా పాలన సభల నిర్వహణ తీరును పరిశీలిస్తూ, ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగేలా కృషిచేయనున్నారు.

ఆరు గ్యారెంటీల దరఖాస్తులను విజయవంతం చేద్దాం

-ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

మాడ్గుల, డిసెంబర్ 27 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా అభయహస్తం 6 గ్యారెంటీలకు లబ్ధిదారుల నుంచి ధరఖాస్తులు స్వీకరించే కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. మాడ్గుల మండలం పాత బ్రాహ్మణపల్లి, కొత్త బ్రాహ్మణపల్లి గ్రామాల్లో పర్యటించి కాంగ్రెస్ పార్టీ జెండావిష్కరణ గావించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పారదర్శకమైన పాలనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శ్రీకారం చుట్టిన అభయహస్తంలోని 6 గ్యారెంటీల్లో భాగంగా మహాలక్ష్మి పథకం క్రింద ప్రతి నెల రూ.2500ల ఆర్థిక సహాయం, రూ.500లకే గ్యాస్ సిలిండర్, రైతు భరోసా పథకం క్రింద ప్రతి ఏటా రైతులకు, కౌలు రైతులకు ఎకరానికి రూ.15వేలు, ప్రతి ఏటా వ్యవసాయ కూలీలకు రూ.12వేలు, వరి పంటకు రూ.500ల బోనస్, ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద ఇండ్లు లేని వారికి ఇంటి స్థలం, రూ.5లక్షల సహాయం, ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబాలకు 250 చ॥గజముల స్థలం, గృహ జ్యోతి పథకం క్రింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్, చేయూత పథకం క్రింద నెలకు రూ.4వేలు, దివ్యాంగులకు రూ.6వేల ఫించన్ల కొరకు ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద లబ్ధిదారుల నుంచి ధరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

నేటి నుంచి జిల్లా వ్యాప్తంగా ప్రజాపాలన సభలు

నేటి నుంచి జిల్లా వ్యాప్తంగ ప్రజా పాలన సభలు
ఆరు గ్యారంటీ పథకాలకు దరఖాస్తుల స్వీకరణ..కౌంటర్లు ఏర్పాటు
మేడ్చల్ జిల్లా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు సిద్ధం
నియోజకవర్గాలకు నోడల్ అధికారుల నియామకాలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 27, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో నూతనంగ అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం గురువారం నుంచి ప్రజా పాలన అభయ హస్తం గ్యారంటీ పథకాల కోసం ధరఖాస్తుల స్వీకరణకు శ్రీకారం చుట్టనుంది. దీనికి సంబంధించి మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసింది. ఈ నెల 28వ తేదీ నుంచి జనవరి 6వ తేదీ వరకు గ్రామపంచాయతీల వద్ద గ్రామసభలు, మున్సిపాల్టీలలోనూ సభలు నిర్వహించటానికి సంబంధిత అధికారులను సిద్ధం చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం 6గ్యారంటీ పథకాల అమలు కోసం లబ్దిదారులను ఎంపిక చేయటానికి ముందుగా ధరఖాస్తులను రెండేసి కౌంటర్స్ ఏర్పాటు చేసి స్వీకరించటానికి సంబంధిత అధికారులు ఏర్పాట్లు చేశారు. 6గ్యారంటీ పథకాలలో మహాలక్ష్మి, గృహజ్యోతి, రైతు భరోసా, చేయూత, యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్లు లబ్దిపొందటానికి ప్రజల నుంచి ధరఖాస్తులు స్వీకరించటానికి గ్రామాల్లో, పట్టణాల్లో సభలు ఏర్పాటు చేయటంతో పాటు ధరఖాస్తులు స్వీకరించటానికి రెండేసి కౌంటర్లు ఏర్పాటు చేయటం జరుగుతుందని సంబంధిత అధికారులు పేర్కొనటం జరిగింది. మేడ్చల్ జిల్లా వ్యాప్తంగ 61 గ్రామపంచాయతీలు, 4మున్సిపల్ కార్పోరేషన్లు, 9మున్సిపాల్టీలు ఉన్నాయి. అయితే మేడ్చల్ జిల్లా పరిధిలో ఉన్న ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నప్పటికీ మేడ్చల్ నియోజకవర్గం, జిల్లా పరిధిలో ఉన్న జిహెచ్ఎంసిలోని నాలుగు నియోజకవర్గాలు మల్కాజ్‌గిరి, ఉప్పల్, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి నియోజకవర్గాలు ఉన్నాయి. జిల్లా వ్యాప్తంగ ఐదు నియోజకవర్గాల్లో ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించటానికి జిల్లా అధికార యంత్రాంగం అన్ని సిద్ధం చేసింది. దీనికి సంబంధించి గ్రామాల్లో, మున్సిపాల్టీల్లో గ్రామసభలు నిర్వహిస్తున్నందున దీనికి సంబంధించి ప్రభుత్వం నుంచి అందిన ప్రజా పాలన ధరఖాస్తులు, పోస్టర్స్, మెటీరియల్‌ను సంబంధిత మండల, మున్సిపల్, గ్రామాల వారికి కలెక్టరేట్‌లో వాటిని పంపిణీ చేయటం జరిగింది. ధరఖాస్తులను స్వీకరించి వాటికి సంబంధించి ప్రజలకు రశీదును కూడ ఇవ్వటం జరుగుతుందన్నారు. ప్రతి మండలంలో రెండు గ్రూపులను ఏర్పాటు చేసి ఆయా గ్రామాలను తహసీల్దార్, ఎంపిడిఓలు పర్యవేక్షించనున్నారు. మహిళలకు, పురుషులకు వేరువేరుగా కౌంటర్లు ఏర్పాటు చేసి ధరఖాస్తులను స్వీకరించనున్నారు. జిల్లా కలెక్టర్ గౌతమ్ దీనికి సంబంధించి నోడల్ అధికారులను నియమించారు. మేడ్చల్ జిల్లా వ్యాప్తంగ ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలకు ప్రజా పాలన కోసం నోడల్ అధికారులను నియమించారు. మేడ్చల్ నియోజకవర్గానికి జడ్పీ సిఇఓ దేవసహాయం, కుత్బుల్లాపూర్ నియోజకవర్గంకు జిల్లా బిసి సంక్షేమ అధికారి కేశురాం నాయక్, కూకట్‌పల్లికి జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి వినోద్‌కుమార్‌ను, ఉప్పల్‌కు జిల్లా యువజన, క్రీడల అధికారి బలరామరావును, మల్కాజ్‌గిరికి ఎస్సీ కార్పోరేషన్ సహాయ సంచాలకులు బాలాజీని నియమించారు. ఆయా నియోజకవర్గాల్లో ధరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను పర్యవేక్షించనున్నారు. స్వీకరించిన ధరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిజమైన అర్హులను లబ్ధి పొందటానికి ఎంపిక చేయనున్నారు. ధరఖాస్తుతో పాటు ఆధార్‌కార్డు జిరాక్స్, తెల్లరేషన్ కార్డు జిరాక్స్ ధరఖాస్తును సంతకం చేసి సమర్పించిన తరువాత వాటికి స్టాంప్ వేసి రశీదును ఇవ్వనున్నందున ధరఖాస్తుదారులు జాగ్రత్తగ పెట్టుకోవాల్సి ఉంటుంది. అయితే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టాక తొలిసారి అధికారిక హోదాలో కొత్త ప్రభుత్వం ప్రజల వద్దకు చేరువవుతుందని చెప్పవచ్చు. కొత్త ప్రభుత్వం అధికారం చేపట్టాక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొనటానికి ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమాన్ని తీసుకుని 6గ్యారంటీ పథకాలకు లబ్దిదారుల ఎంపికకు శ్రీకారం చుట్టిందని చెప్పవచ్చు.

అధికారులు సర్వసభ్య సమాశాన్ని ఆశామాసిగా తీసుకోకండి

-సమన్వయంతో ప్రజా పాలనను విజయవంతం చేయాలి
-ఆరు గ్యారంటీలు ఆఖరు లబ్దిదారుని అందేలా చూడండి
-తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మనోమర్‌రెడ్డి

యాలాల డిసెంబరు 27,ప్రభాతవార్త : చాలా రోజుల తర్వాత యాలాల మండల సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే హాజరవ్వడంతో మండల సర్వసభ్య సమావేశం ఉత్సాహంగా కొనసాగింది.గత నాలుగున్నరేళ్లుగా మండల సర్వసభ్య సమావేశం చడిచప్పుడు లేకుండా తూతూ మంత్రంగా కొనసాగింది.అధికారులు రావడం ఎజెండాలోని అంశాలను చదవడం వెళ్లి కూర్చోవడం ఓ తంతుగా మారుతూ వచ్చింది.రెండేళ్లు కరోనాతో పుణ్యకాలం గడిచింది.మరో రెండేళ్ల కాలంలో ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ,జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సర్వసభ్య సమావేశానికి హాజరు కాలేదు,అంతెందుకు కనీసం జిల్లా,డివిజన్ స్థాయి అధికారులు కూడా ఇటువైపు కన్నెత్తి చూడలేదు.దీంతో సభ్యులు లేవనెత్తిన సమస్యలు అరణ్యరోధనలుగా మారాయనే చెప్పవచ్చు.అయితే ఎంపిపి బాలేశ్వర్‌గుప్తా తన పరిధిలో ఉన్న కొన్ని సమస్యలను పరిష్కరించేందుకు శాయశక్తులా కృషి చేశారనే చెప్పవచ్చు.అప్పట్లో మొదటి సర్వసభ్య సమావేశంలో సభ్యులు లేవనెత్తిన ప్రజా సమస్యలు,ఇప్పటికీ పరిష్కారానికి నోచుకోలేదని సభ్యులు పెదవి విరుస్తున్నారు.నాలుగున్నరేళ్ల క్రితం సర్పంచులుగా భాద్యతలు చేపట్టిన తాము సమావేశంలో అప్పట్లో లేవనెత్తిన సమస్యలు ప్రభుత్వాలు మారిని...అధికారులు మారినా పరిష్కారానికి నోచుకోలేదని కొంతమంది సభ్యులు గురువారం జరిగిన యాలాల మండల సర్వసభ్య సమావేశంలో వాపోవడం కొసమెరుపు.గురువారం యాలాల ఎంపిపితాళ్లపల్లి బాలేశ్వర్ గుప్తా అధ్య క్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది.విద్య,వైద్యం,విద్యుత్తు,ఇరిగేషన్,పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారుల పనితీరుపై సభ్యులు గళం విప్పారు.స్పందించిన ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు అలసత్వం వహించరాదని సూచించారు.ఈ సమావేశంలో సభ్యులు లేవనెత్తిన అంశాలను వచ్చే సమావేశంలో ఎజెండా అంశాల్లో చేర్చాలని సూచించారు.సర్వసభ్య సమావేశంఅంటే ఆశామాసిగా తీసుకోవద్దని,ప్రతి శాఖకు సంబంధించిన అధికారి విధిగా సమావేశాలకు హాజరు కావాలని,నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే మాత్రం చర్యలుతప్పవని ఎమ్మెల్యే సున్నితంగా హెచ్చరించారు.ప్రజా సేవ చేయడం అధృష్టంగాభావించాలన్నారు. సమావేశంలో సభ్యులు లేవనెత్తిన ప్రతి సమస్యను పరిష్కరించేందకు తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.ప్రభుత్వ ఫలాలు అర్హులకు అందించడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేయాలని సూచించారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఆరు గ్యారంటీల అమలులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే కోరారు. జనం మెచ్చేలా మనందరం పని చేయాలన్నారు.అప్పుడే ప్రభుత్వం ప్రవేవపెట్టిన ఆరు గ్యారంటీలు అర్హులైన చివరి లబ్దిదారునికి చేరుతాయని మనో హర్‌రెడ్డి ఆకాంక్షించారు.గత ప్రభత్వం జిఒలు తీసి నిధులు లేకుండానే పనులు మంజూరుచేసిందని,ఫలితంగా చేపట్టిన పనులకు నిధుల కొరత ఏర్పడిందని తెలిపారు.ప్రజా పాలన కార్యక్రమం విజయ వంతం చేసేందకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన స్పష్టం చేశారు. పెండింగ్‌లో ఉన్న యాలాల శివసాగర్ ప్రాజెక్టు,జుంటుపల్లి ప్రాజెక్టుల పనులను వెంటనే ప్రారం భించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు.మండలంలోని ప్రతి గ్రామంలోకనీస,మౌళిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.ప్రభుత్వ పథాకల అమలులో అధకారులు,ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలన్నారు.సమావేశాలకు అధికారులు డుమ్మా కొట్టవద్దని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపపి బాలేశ్వర్‌గుప్తా,జడ్పీటిసి సిద్రాల సంధ్యారాణి,పిఎసిఎస్ చైర్మన్ గుర్రాల సురేందర్‌రెడ్డి,వైస్ఎంపిపి రమేష్,ఎంపిడిఒ పుష్పలత, డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మణ్‌నా యక్,వివిధ శాఖల అధికారులు,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసిన అభ్యర్థులు ఖర్చుల వివరాలను సమర్పించాలి

రంగారెడ్డి జిల్లా కలెక్టర్ గౌతం

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదారాబాద్, డిసెంబర్ 27 ప్రభాతవార్త : నవంబర్ 30 జరిగిన తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో రంగారెడ్డి జిల్లాకు సంబందించి పోటీ చేసిన అభ్యర్థులు ఎన్నికల సందర్భంగా చేసిన ఖర్చుల రికన్సిలేషన్ తేది ఈ నెల 29వ తేదిన జరుడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ గౌతం ఒక ప్రకటనలో బుదవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థుల ందరు వారికి తెలియజేసిన ప్రదేశంలో వారి యొక్క ఎన్నికల ఖర్చుల వివరాలని సమర్పించాలని, జమ, ఖర్చులతో వ్యత్యాసాలను సరి చేసుకోవాలన్నారు.

ప్రజా పాలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ భూపాల్ రెడ్డి.

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదారాబాద్, డిసెంబర్ 27 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల ఆర్థిక ప్రగతి పెంచేందుకు నేటి నుంచి జనవరి 6వ తేది వరకు చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమం ఏర్పాట్లపై బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ భూపాల్ రెడ్డి సంబంధిత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశంతో కార్యక్రమాన్ని ప్రారంభించాలన్నారు. కౌంటర్లు ఏర్పాటు, తాగునీరు, షామియానా, బారికేడ్లను ఏర్పాటు చేయాలని అన్నారు. మహిళలకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రజా పాలన కార్యక్రమంను ప్రతీష్టాత్మకంగా తీసుకుని ఎక్కడా ఎలాంటి పొరపాట్లు జరగకుండా స్పెషల్ అధికారులు, నోడల్ అధికారులు, ఆర్డీవోలు, తహసీల్దార్‌లు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

29న కలెక్టరేట్‌లోని ఉపాధి కల్పన కార్యాలయంలో జాబ్ మేళా

మేడ్చల్ జిల్లా ఉపాధి కల్పన అధికారి నిర్మల

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 27, ప్రభాతవార్త

ఈ నెల 29వ తేదీన మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం (ఎంప్లాయిమెంట్ ఆఫీస్)లో నిరుద్యోగ యువతీ, యువకుల కోసం జాబ్ మేళా జరుగుతుందని ఆసక్తి ఉన్న వారు పాల్గొనాలని మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం.వై.నిర్మల పేర్కొన్నారు. 29న శుక్రవారం ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు జాబ్ మేళా కలెక్టరేట్‌లోని ఉపాధి కల్పన అధికారి కార్యాలయంలో జాబ్‌మేళా నిర్వహించటం జరుగుతుందన్నారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాకు చెందిన యువతీ, యువకులు ఈ ఇంటర్వ్యూలకు హాజరు కావాలని ఆమె సూచించారు. త్రెడ్జ్ ఐటి హైదరాబాద్ కంపెనీలో బిజినెస్ డవలప్‌మెంట్ ఎక్జిక్యూటీవ్ 30పోస్టులకు డిగ్రీ, ఎంబిఎ ఉన్న వారికి 16నుంచి 18వేల రూపాయల వరకు వేతనం ఉంటుందని ఆసక్తి ఉన్న వారు ఇంటర్వ్యూలకు హాజరు కావాలన్నారు. అదే కంపెనీలో కస్టమర్ సపోర్ట్ ఎక్జిక్యూటీవ్ పోస్టులు 60 ఉన్

కందిలో ప్రజాపాలనపై అవగాహన కల్పిస్తున్న సంధ్యారాణి

ప్రజా పాలనను సద్వినియోగం చేసుకోవాలి

-అవగాహన సభలో ప్రత్యేక అధికారి సంధ్యారాణి

కంది, డిసెంబరు 27, ప్రభాతవార్త: ఈ నెల 28వ తేదీ నుంచి ఏప్రిల్ 6వ తేదీ వరకు మండలంలోని ఆయా గ్రామ పంచాయతీలలో నిర్వహించే ప్రజాపాలనసభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి సంధ్యారాణి కోరారు. బుధవారం కందిలోని మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులకు నిర్వహించిన అవగాహనసభలో ఆమె మాట్లాడుతూ ప్రజలు ప్రభుత్వం అమలుచేసే 5 గ్యారంటీలకు సంబంధించి ప్రయోజనాలు అందుకునేందుకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ధరఖాస్తులు అందించి రశీదులు అందుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ విశ్వప్రసాద్, ఎంపిఓ మహేందర్‌రెడ్డి, ఎంపిటిసి సభ్యులు వరుణ్‌కుమార్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఝరాసంగం మండలంలో ప్రజా పాలన సభలు

ఝరాసంగం, డిసెంబరు 27, ప్రభాతవార్త: ఈ నెల 28వ తేదీ నుంచి జనవరి 6వ తేదీ వరకు మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రజా పాలన సభలను నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ కె.సుజాత, తహసీల్దార్ సంజీవ్‌రావు తెలిపారు. 28న ఉదయం ఝరాసంగం, కక్కరవాడ, మధ్యాహ్నం కుప్పానగర్, సిద్దాపూర్, 29న ఉదయం మాచ్నూర్, వనంపల్లి, మధ్యాహ్నం బర్దీపూర్, బోజ్యానాయక్‌తండా, 30న ఉదయం కొల్లూర్,చీలపల్లి, మధ్యాహ్నం గంగాపూర్, చీలపల్లితండా, జనవరి 2న ఉదయం క్రిష్ణాపూర్, నర్సాపూర్, మధ్యాహ్నం బిడెకన్నె, కమాల్‌పల్లి, 3న ఉదయం తుమ్మన్‌పల్లి, గుంతమర్పల్లి, మధ్యాహ్నం కప్పాడ్, జునేగావ్, 4న ఉదయం మేదపల్లి, జీర్లపల్లి, మధ్యాహ్నం ఈదులపలి, ఏడాకులపల్లి, 5న ఉదయం దేవరంపల్లి, చిలేమామిడి, మధ్యాహ్నం గినియార్‌పల్లి, చిల్కేపల్లి, 6న ఉదయం ఎల్గోయి, బోరేగావ్, మధ్యాహ్నం పొట్‌పల్లి, బోపన్‌పల్లి, ప్యారవరం గ్రామాల్లో గ్రామసభలను నిర్వహించనున్నామన్నారు. ప్రజలు గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ, తహసీల్దార్‌లు సూచించారు.

గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలి

డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్

మాట్లాడుతున్న డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్

నిజాంపేట, డిసెంబర్ 27, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం నేటి నుండి నిర్వహిస్తున్న గ్రామ సభలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ కోరారు. బుధవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన పేరుతో గ్రామసభలను నిర్వహించడాన్ని దళిత బహుజన ఫ్రంట్ ఆహ్వానిస్తుందని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీమేరకు అభయహస్తం, ఆరుగ్యారెంటీలకు దరఖాస్తు తీసుకోవడం శుభపరిణామం అని అన్నారు. గ్రామసభలను హడావిడిగా కాకుండా ప్రణాళికబద్ధంగా నిర్వహించి విజయవంతం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని, అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా అధ్యక్షులు దుబాసి సంజీవ్, నిజాంపేట మండల ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు కొమ్మాట బాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పాలన ఏర్పాట్లను పరిశీలించిన ఆర్‌డిఓ

చిరాగ్‌పల్లిలో ప్రజాపాలన సభ ఏర్పాట్లనుపరిశీలిస్తున్న ఆర్‌డిఓ వెంకారెడ్డి

జహీరాబాద్, డిసెంబరు 27, ప్రభాతవార్త: ఈ నెల 28వ తేదీ నుంచి జనవరి 6వ తేదీ వరకు కొనసాగే ప్రజాపాలన గ్రామసభల ఏర్పాట్లను బుధవారం ఆర్‌డిఓ వెంకారెడ్డి పరిశీలించారు. మండలంలోని చిరాగ్‌పల్లి గ్రామంలో ఏర్పాట్లను పరిశీలించి తగు సూనచలు, సలహాలు అందచేశారు. గ్రామాల్లోని ప్రజలు ధరఖాస్తులు చేసుకోవాలని, అధికారులనుంచి రశీదులు పొందాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎస్ రవీందర్, సర్పంచ్ నరసింహారెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

ప్రజా పాలనకు పూర్తయిన ఏర్పాట్లు

-మున్సిపల్ కమిషనర్ సుభాష్‌రావు

అధికారులతో ప్రజాపాలనపై సమావేశమైన మున్సిపల్ కమిషనర్

జహీరాబాద్, డిసెంబరు 27, ప్రభాతవార్త: ఈ నెల 28వ తేదీ నుంచి పట్టణంలో ఆరంభం కానున్న ప్రజా పాలన కార్యక్రమం నిర్వాహణకు అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు మున్సిపల్ కమిషనర్ సుభాష్‌రావు పేర్కొన్నారు. బుధవారం మున్సిపల్ సమావేశం మందిరంలో మున్సిపల్ అధికారులకు ప్రజాపాలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పట్టణంలోని ప్రతి వార్డులో ప్రజా పాలన సభను నిర్వహిస్తామన్నారు. వార్డుల్లో నిర్వహించే సభలకు అధికారులను కేటాయించినట్లు, సభలో ప్రజలు తమ ధరఖాస్తులను అందించి రశీదులు పొందాలన్నారు. మొదటి రోజు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు హాజరవుతున్నారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ డిఈ దీప్తి చంద్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

విద్యుత్ హెచ్చుతగ్గులతో పరికరాలు దగ్ధం

పాపన్నపేట, డిసెంబరు 27, ప్రభాతవార్త: విద్యుత్ హెచ్చుతగ్గులతో విలువైన పరికరాలు కాలిపోతున్నాయని అధికారులు విచారం వ్యక్తం చేస్తున్నారు. పాపన్నపేటలోని ప్రభుత్వ కార్యాలయాల్లో బుధవారం పలు విలువైనపరికాలు విద్యుత్ హెచ్చుతగ్గులతో కాలిపోయాయి. విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని పలుమార్లు విద్యుత్ అధికారులకు సూచించినా పట్టించుకోకపోవడంతో ఎంఆర్‌సి,మండలపరిషత్,ఉపాధిహామీ కార్యాలయాల్లోని కంప్యూటర్లు, ట్యూబ్‌లైట్లు, ఫ్యాన్లు కాలిపోయినట్లు చెప్పారు. విలువైన పరికరాలు కాలిపోవడంతో ఆస్థి నష్టం పెద్ద మొత్తంలో చోటు చేసుకుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయమై ప్రభాతవార్త విద్యుత్ ఏఈని పలు మార్లు ఫోన్లు చేసినా ప్రయోజనం లేకుండా పోయింది.

ఖమ్మం సీపీగా వెళ్లనున్న ఎస్పీ కోటిరెడ్డి ?

వికారాబాద్‌కు ప్రవీణ్‌కుమార్ !

హైదరాబాద్ వద్దు బాబోయ్ అంటున్న సీఐలు, ఎస్సైలు

సిటీ కమిషనర్ల ఫీవర్‌తో ఉన్నచోటే

కొనసాగాలని యత్నాలు

ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి : రెండేళ్లుగా వికారాబాద్ ఎస్పీగా విధులు నిర్వహిస్తున్న నంద్యాల కోటిరెడ్డి ఖమ్మం కమిషనర్‌గా బదిలీపై వెళతారని ప్రచారం సాగుతోంది. సూర్యాపేటకు చెందిన కోటిరెడ్డికి ఖమ్మంతో అనుబంధం ఉన్నందున ఆ జిల్లా జిల్లా మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు నుంచి పిలుపు వచ్చిందని తెలిసింది. ఎస్పీల బదిలీ ప్రక్రియ జరిగితే కోటిరెడ్డి ఖమ్మం సీపీగా వెళతారని పోలీసువర్గాలు అంటున్నాయి. ప్రస్తుతం ఉమ్మడి ఆదిలాబాద్‌లో పనిచేస్తున్న ప్రవీణ్‌కుమార్ వికారాబాద్ ఎస్పీగా వస్తారని సమాచారం. సీఎం రేవంత్‌రెడ్డి సోదరుల పిలుపు మేరకు ప్రవీణ్‌కుమార్ వికారాబాద్‌కు వస్తారని తెలిసింది. సిన్సియర్ అధికారిగా పేరు తెచ్చుకున్న ఆయన రాకను జిల్లా ఎమ్మెల్యేలు కూడా స్వాగతించినట్లు సమాచారం. ఇలా ఉండగా జిల్లాలో సుదీర్ఘకాలంగా పనిచేస్తున్న పలువురు సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, స్టేషన్ హౌజ్ అధికారులు ఇన్నాళ్లు హైదరాబాద్ వెళ్లాలని పైరవీలు చేశారు. కానీ కొత్త ప్రభుత్వం ఏర్పడగానే వారి ఆశలపై నీళ్లు జల్లినట్లయింది. రాజకీయ అండదండలతో అడ్డూ అదుపూ లేకుండా వ్యవహరించారని అభియోగాలు ఎదుర్కొన్న పలువురు పోలీసు అధికారులు అయోమయంలో పడి పోయారని తెలిసింది. ఎన్నికల కంటే ముందు, ఎన్నికల్లో ఓ పార్టీకి వన్‌సైడ్‌గా వ్యవహరించారన్న ఆరోపణలు ఎదుర్కొన్న కొంతమంది సర్కిల్ ఇన్స్‌పెక్టర్లు, సబ్ ఇన్‌స్పెక్టర్ల పరిస్థితి ముందు నుయ్యి, వెనక గొయ్యిలా మారింది. తాము ఊహించిన వారే ఎమ్మెల్యేలుగా గెలుపొందుతారన్న ధీమాతో అధికార దుర్వినియోగానికి పాల్పడిన సదరు అధికారులు హైదరాబాద్‌కు బదిలీ చేసుకోవాలంటే భయపడుతున్నారు. అక్కడ కొత్తగా బాధ్యతలు చేపట్టిన ముగ్గురు ఐపీఎస్ ఉన్నతాధికారులు నిప్పులాంటి వారు కావడం గమనార్హం. విధి నిర్వహణలో వారు చాలా సిన్సియర్‌గా పనిచేస్తారని పేరుంది. ప్రస్తుతం హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనేట్ల పరిధిలో పని చేయాలంటే చాలా అప్రమత్తంగా ఉండాలి. చిన్న పొరపాటు చేసినా ఉపేక్షించే రకం కాదని అనుకుంటున్నారు. సిటీకి వెళ్లాలని ఆశలు పెట్టుకున్న జిల్లాలోని కొంతమంది అధికారులు ప్రస్తుతం అక్కడకు వెళ్లాలంటే జంకుతున్నారు. ఈ జిల్లాలో ఆడిందే ఆట, పాడిందే పాటగా డ్యూటీలు చేసిన సదరు అధికారులు ఉన్నచోటనే కొంతకాలం పనిచేయాలనే నిర్ణయానికి వచ్చారు. దాంతో ఆయా నియోజకవర్గాలలో ఎమ్మెల్యేల ఇళ్ల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారని తెలిసింది. ఇది వరకు జరిగిన సంఘటనలను మనసులో పెట్టుకోకుండా తమను కొనసాగించాలని ప్రాధేయపడుతున్నారని రాజకీయవర్గాల సమాచారం. అయితే, కొంతమంది ఎమ్మెల్యేలు వీరిని అసహ్యించుకున్నారని తెలిసింది. ఏకపక్షంగా వ్యవహరించిన పోలీసు అధికారులను కొనసాగించ రాదని కొద్ది రోజులుగా కాంగ్రెస్ నేతలు పట్టుపడు తున్నారు. మరో రెండు మాసాల పాటు వీరి ట్రాన్స్‌ఫర్లను నిలిపివేస్తారా, లేక పంపిచేస్తారా వేచి చూడాల్సిందే.

మంత్రులను కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

మంత్రులను కలిసిన చేవెళ్ల కాంగ్రెస్ నాయకులు

చేవెళ్ల, డిసెంబర్ 27 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, రెవెన్యూ, సమాచార, గృహ, నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలను చేవెళ్ల కాంగ్రెస్ నాయకులు బుధవారం నగరంలో మర్యాదపూర్వకంగా కలిశారు. వారికి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం చేవెళ్ల కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ...చేవెళ్ల ప్రాంత రైతుల సమస్యల పరిష్కారంతో పాటు అభివృద్ధికి కృషి చేయాలని మంత్రులను కోరడం జరిగిందన్నారు. చేవెళ్ల నియోజకవర్గంలో రోడ్లన్ని అధ్వానంగా మారాయని, రోడ్లు వేయించి చేవెళ్ల ప్రాంత అభివృద్ధికి సహకరించాలని మంత్రులను కోరారు. వారు సానుకూలంగా స్పందించి చేవెళ్ల ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. మంత్రులను కలిసిన వారిలో టిపిసిసి ఉపాధ్యక్షులు జనార్ధన్‌రెడ్డి, టిపిసిసి సంయుక్త కార్యదర్శి బి.శ్రీనివాస్‌గౌడ్,మాజీ సర్పంచ్ నర్సింలు, నాయకులు గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్యారెట్ కొనుగోలు కేంద్రంను రైతులు వినియోగించుకోవాలి

చేవెళ్ల, డిసెంబర్ 27 ప్రభాతవార్త : క్యారెట్ కొనుగోలు కేంద్రంను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్ కమిటీ చైర్మన్ మిట్ట వెంకట రంగారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రేపటి నుంచి వ్యవసాయ మార్కెట్ యార్డులో సాయంత్రం 4 గంటల నుంచి క్యారెట్ కొనుగోలు ప్రారంభమవుతుందని తెలిపారు. కావున రైతు సోదరులు గుడి మల్కాపూర్, బోయినపల్లి మార్కెట్ నుండి కొనుగోలుదా రులు(ట్రెడర్స్) వేలం పాటలో పాల్గొని కొనుగోలు చేయాలన్నారు.రైతులు తమ కూరగాయలు(క్యారెట్)ను చేవెళ్ల మార్కెట్‌లో అమ్ముకుని లాభం పొందాలన్నారు.

కాంగ్రెస్ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

ఘట్‌కేసర్, డిసెంబర్ 27, ప్రభాతవార్త: కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న 6 గ్యారెంటీల పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఘట్‌కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్ కోరారు. ఘట్‌కేసర్‌లో బుధవారం ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటీలను అమలు చేస్తుందన్నారు. ఇప్పటికే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, రాజీవ్ ఆరోగ్య శ్రీపథకం ఆరోగ్యభీమా రూ.10 లక్షలకు పెంపు పథకాలను ప్రభుత్వం అమలు చేసి చూపించిందన్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఈనెల 28 నుంచి జనవరి 6 వరకు కాంగ్రెస్ ప్రభుత్వం పట్టణాలు, గ్రామాల్లో ప్రజల నుంచి ధరఖాస్తులను స్వీకరిస్తుందని తెలిపారు. మహాలక్ష్మి, గృహజ్యోతి, చేయూత, ఇందిరమ్మఇండ్లు, రైతుభరోసా పథకాల ద్వారా అర్హులైన పేదలు లబ్ధి పొందడానికి నిర్ణిత ధరఖాస్తు పారాలను అధికారుల నుంచి తీసుకొని పూర్తి చేసి అందజేయాలని ఆయన సూచించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండి ధరఖాస్తు ఫారాలను అందించి సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించి తగిన సహకారం అందిస్తారని తెలిపారు. ప్రజాసంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని అర్హులు ఆయా పథకాలకు ధరఖాస్తు చేసుకుంటే అధికారులు విచారణ జరిపి అర్హులను ఎంపిక చేస్తారని ముత్యాలు యాదవ్ పేర్కొన్నారు.

ప్రజా పాలనను జయప్రదం చేయాలి : ఎంపిపి మల్లేశం

పూడూరు, డిసెంబర్ 27, ప్రభాతవార్త : తెలంగాణలో నూతనంగా ఏర్పడ్డ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 28నుండి వచ్చేనెల 6వతేదీవరకు 6గ్యారంటీలపై ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస జయప్రదం చేయాలని ఎంపిపి మల్లేశం పేర్కొన్నారు.బుధవారం పూడూరు మండల పరిషత్తు కార్యాలయంలో 6గ్యారంటీల పథకాల అమలుపై ప్రజా ప్రతినిధులు,అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో జరిగే గ్రామసభలకు ముందురోజు ప్రతిఒక్కరికి తెలిసే విధంగా దండోరా వేయించి,ప్రతి కుటుంబానికి గ్రామసభకంటే ఒకరోజుముందుగా అభయాస్తం ఫాంను సంబంధిత అధికారులు అందజేయాలని సూచించారు.ఇందులో కుటుంబ సభ్యుల పూర్తి వివరాలతోపాటు మహాలక్ష్మి, రైతుభరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు,చేయూత పథకాలకోసం పూర్తి చేసిన ఫాంను ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజలనుండి స్వీకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి మహిపాల్‌రెడ్డి,జడ్పీటీసీ మేఘమాలగుప్తా, పిఎసిఎస్ చైర్మన్ సతీష్‌రెడ్డి,మండల ప్రత్యేక అధికారి సుధారాణి,తహశీల్దారు రమాదేవి,ఎంపిడిఓ ఉమాదేవి,ఆయా గ్రామాల ఎంపిటిసిలు,సర్పంచులు,పలు శాఖల అధికారులు,పంచాయతీ కార్యదర్శులు,రేషన్‌డీలర్లు పాల్గొన్నారు.

తపస్ డైరీని ఆవిష్కరిస్తున్న జి ల్లా విద్యాధికారి రాధాకిషన్

ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

మెదక్ మున్సిపాలిటీ, డిసెంబర్ 27 ప్రభాతవార్త: పట్టణంలోని జిల్లా విద్యాధికారి కార్యాలయంలో బుధవారం తపస్ క్యాలెండర్, డైరీని జిల్లా విద్యాధికారి డాక్టర్ రాధాకిషన్ ఆవిష్కరించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల్లో దేశభక్తిని, జాతీయ భావాన్ని పెంపొందించాలని, జాతీయ నాయకుల జీవితచరిత్రలు చదివించాలని అన్నారు. కార్యక్రమంలో కరీంనగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కాంటెస్ట్ అభ్యర్థి మామిడి సుధాకర్‌రెడ్డి, ఏడీ విజయలక్ష్మీ, ఏఎస్‌వో నవీన్‌కుమార్, ఎస్‌వో జ్యోతి, తపస్ మెదక్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జిడ్డి ఎల్లం, చల్లా లక్ష్మణ్, నాయకులు అర్వి రామారావు, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బోరు బావి పనులు ప్రారంభం



బోరుబావి పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ భాగ్యలక్ష్మీరెడ్డి

చిన్నశంకరంపేట, డిసెంబర్ 27,ప్రభాతవార్త: మండల పరధి రామాయపల్లి ప్రాథమిక పాఠశాలలో బుధవారం బోరుబావి పనులను ఎంపీపీ భాగ్యలక్ష్మీరెడ్డి ప్రారంభించారు. కొన్నిరోజులుగా పాఠశాలలో నీటి సమస్య ఉందని ఉపాధ్యాయులు, గ్రామస్తులు తెలపడంతో మండల పరిషత్ నిధులతో బోరు బావిని తవ్విస్తున్నట్లు ఆమె తెలిపారు. సర్పంచి పోచయ్య, వైస్ ఎంపీపీ సత్యనారాయణగౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజు, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు శివకుమార్, ఎంపీటీసీ సభ్యురాల్లు సునీత ఉన్నారు.

నాకు ప్రాణహానీ ఉంది న్యాయం చేయాలి

పోలీసులకు ఫిర్యాదు చేసినా న్యాయం జరగటం లేదు

నీరజ్‌గౌడ్ దుర్భాషలాడి బెదిరించి బూతులు తిట్టినట్లు ఫిర్యాదు చేసిన వైనం

శామీర్‌పేట, డిసెంబరు 27,ప్రభాతవార్త

మూడుచింతలపల్లి గ్రామానికి చెందిన ర్యాకల నీరజ్‌గౌడ్‌తో తనకు ప్రాణహానీ ఉందని న్యాయం చేయాలంటూ వెంటనే అతనిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని అదే గ్రామానికి చెందిన దళితుడు కొత్త బాబు ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం శామీర్‌పేటలో బాధితుడు కొత్త బాబు విలేకరులతో మాట్లాడుతూ మూడుచింతలపల్లి గ్రామానికి చెందిన నీరజ్‌గౌడ్ తనను కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్‌లోకి రావాలని ఒత్తిడి చేశారని అయితే తాను నిరాకరించినందుకు తన హోటల్ వద్దకు వచ్చి పలు సార్లు తనపై, సిబ్బందిపై అనుచిత వ్యాఖ్యలు చేశారని, బెదిరింపులకు దిగారని షెటర్స్‌ను బంద్ చేయించారని దౌర్జన్యం చేసి బెదిరింపులకు దిగటంతో పాటు వాట్సప్ గ్రూపులో దుర్భాషలు, బూతులు తిడుతూ పెట్టారని దళితునిగా భావించి మానసికంగ హించించారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంపై నవంబరు 17వ తేదీన శామీర్‌పేట పోలీసులకు నీరజ్‌గౌడ్‌పై చర్యలు తీసుకోవాలని ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, తనకు న్యాయం చేయాలని కోరటం జరిగిందని వివరించారు. ఇంత వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని నీరజ్‌గౌడ్‌తో తనకు ప్రాణహాని భయం ఉందని ఇకనైనా తనకు న్యాయం చేయాలని అతనిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని,కక్షపూరిత రాజకీయం చేస్తూ భయాందోళనకు గురిచేశారని మానసికంగ కుంగిపోతున్నట్లు ఇకనైనా నీరజ్‌గౌడ్‌పై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని కోరటం జరుగుతుందని, లేకుంటే తనకు ఏమైనా జరిగితే నీరజ్‌గౌడ్‌దే బాధ్యత అని ఇకనైనా పోలీసులు స్పందించి న్యాయం చేయాలని కొత్త బాబు కోరారు.

తిరుపతికి కాలినడక కాంగ్రేస్ నాయకుల పాదయాత్ర

కొడంగల్,డిసెంబర్ 27ప్రభాతవార్త తెలంగాణాలో కాంగ్రేస్ అధికారంలోకి రావడంతో పాటు రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడంతో తిరుపతికి పాదయాత్రగా వెళ్తున్న కాంగ్రేస్ కార్యకర్తలకు ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్ అల్పాహారం అందజేశారు.కొడంగల్ నియోజకవర్గం దౌలా ్తబాద్ మండలంలోని బాలంపేట్ గ్రామానికి చెందిన నర్సింహ,అంజనేయులు గత 13 రోజుల క్రితం తిరుపతికి కాలినడక పాదయాత్ర చేట్టారు.ఈ క్రమంలో బుధవారం అంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కడప జిల్లా ఒంటిమిట్ట రామాలయం సమీపంలో కాలినడక వెళ్తున్న కాంగ్రేస్ కార్యకర్తలకు ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్,కాంగ్రేస్ మండల పార్టీ అద్యక్షులు నందారం ప్రశాంత్,పీఏసీఎస్ అద్యక్షులు కట్కం శివకుమార్‌గుప్త,మురారి వశిష్ట తదితరులు అల్పాహారాన్ని అందించారు.అనంతరం వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.

నేటి నుంచి ప్రజాపాలన సభలు

శామీర్‌పేట, డిసెంబరు 27, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేయటంలో భాగంగ అర్హులైన లబ్దిదారులను గుర్తించటానికి ప్రజల నుంచి ధరఖాస్తులు స్వీకరించటానికి ప్రజాపాలన కార్యక్రమాన్ని గ్రామాల్లో, మున్సిపాల్టీ వార్డుల్లో ప్రభుత్వం నిర్వహిస్తుంది. శామీర్‌పేట మండలం, తూంకుంట మున్సిపాల్టీలో, మూడుచింతలపల్లి మండలంలో ప్రజా పాలన కార్యక్రమం, సభలను సంబంధిత అధికారులు నిర్వహించనున్నారు. ఈ నెల 28వ తేదీ నుంచి జనవరి 6వరకు ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుంది. అయితే శామీర్‌పేట మండలంలో 28న యాడారం, తుర్కపల్లి, 29న బాబగూడ, మురహరిపల్లి, 30న పొన్నాల్, బొమ్మరాసిపేట్, జనవరి 2న అలియాబాద్, లాల్‌గడిమలక్‌పేట్, 3న మజీద్‌పూర్, శామీర్‌పేట గ్రామాలలో ప్రజా పాలన కార్యక్రమాలు ఉంటాయని ఎంపిడిఓ జి.వాణి, తహసీల్దార్ సత్యనారాయణలు రెండు గ్రూపులుగ ఆయా గ్రామాల్లో పాల్గొనటం జరుగుతుందన్నారు. ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 6వరకు ప్రజాపాలన కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ఆరు గ్యారంటీ పథకాల అమలు కోసం ప్రజల నుంచి ధరఖాస్తులు స్వీకరించటం జరుగుతుందన్నారు. 6వ తేదీ వరకు ప్రజా పాలన ఉన్నప్పటికీ రోజుకు రెండు గ్రామాల చొప్పున ఒక గ్రామంలో ఎంపిడిఓ, మరొక గ్రామంలో తహసీల్దార్‌ల పర్యవేక్షణలో ప్రజాపాలన కొనసాగుతుందని అన్నారు. అదే విధంగ తూంకుంట మున్సిపాల్టీలోని 16వార్డులలో ప్రజాపాలన కార్యక్రమం, ధరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం కొనసాగనుందని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కమిషనర్ కోరారు. అదే విధంగ మూడుచింతలపల్లి మండలంలోని 13 గ్రామపంచాయతీల్లోనూ ప్రజాపాలన కార్యక్రమం కొనసాగుతుందని రోజు వారీగ కార్యక్రమాలను నిర్వహించటం జరుగుతుందని, ధరఖాస్తుల స్వీకరణకు అధికారులు తగు ఏర్పాట్లను చేపట్టటం జరుగుతుంది. ఎంపిడిఓ ఆఫీస్ హాల్‌లో జరిగిన ఈ సమావేశంలో ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, జడ్పీటిసి ఎం.అనితలాలయ్య, వైస్‌ఎంపిపి సుజాత, ఎంపిఓ మంగతాయారు, డిప్యూటీ తహసీల్దార్ ప్రసన్న లక్ష్మి, పలువురు పాల్గొన్నారు.

దత్తాత్రేయుడి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

దత్తాత్రేయుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే

నాగల్‌గిద్ద, డిసెంబరు 27, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని దత్తాత్రి ఆలయాన్ని బుధవారం నారాయణఖేడ్ శాసనసభ్యులు పట్లోళ్ల సంజీవరెడ్డి దర్శించుకున్నారు. దత్త జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేను ఆలయ కమిటీ బాధ్యులు ఘనంగా స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు. అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే వెంట సొసైటీ చైర్మన్ శ్రీకాంత్, సర్పంచ్‌లు, అనితగుండేరావు, ప్రభాకర్‌రెడ్డి, మాజీ జడ్పీటిసి సభ్యులు రూప్‌సింగ్, నాయకులు పండరినాథ్, వెంకట్‌సాగర్, నరసింహారెడ్డి, సజీవ్‌పాటిల్ తదితరులు ఉన్నారు.

ముగిసిన మల్లన్న జాతర మహోత్సవాలు



మల్గిలో మల్లన్న దేవుడికి పల్లకి సేవ నిర్వహిస్తున్న భక్తులు

న్యాల్‌కల్, డిసెంబరు 27, ప్రభాతవార్త: మండలంలోని మల్గి గ్రామంలో ఈ నెల 18వ తేదీ నుంచి నిర్వహిస్తున్న మల్లన్న జాతర మహోత్సవాలు బుధవారంతో ఘనంగా ముగిసాయి. అత్తారింటికి వెళ్లిన ఆడపడుచులు పిల్లాపాపలతో గ్రామానికి చేరుకోవడంతో సందడి నెలకొంది. ఉత్సవాల ముగింపులో భాగంగా బుధవారం ఉదయం 5 గంటలకు మల్గిలోని మల్లన్న గట్టు నుంచి గ్రామంలోని పురవీధుల గుండా మల్లన్న పల్లకి సేవ ఊరేగింపు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. 9 రోజుల పాటు ఉత్సవాలకు చేరుకున్న భక్తులు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఉత్స వాలు ప్రశాంతంగా ముగిసేలా సర్పంచ

మంబాపూర్‌లో పల్లకి ఊరెగింపులో పాల్గొన్న భక్తులు

అయోధ్య రాముని పూజిత అక్షింతల ఊరేగింపు

పెద్దేముల్, డిసెంబరు 27, ప్రభాతవార్త: పెద్దేముల్ మండలం మంబాపూర్‌లో బుదవారం అయోద్య రాముని పూజిత అక్షింతల ఊరెగింపు కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్థానిక శివాలయం నుంచి శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం మీదుగా రామాలయా దేవాలయం వరకు శ్రీరాముని చిత్రపటంతో పాటు పూజిత అక్షింతలను పల్లకిలో ఊరెగింపుగా తీసుకెళ్ళారు. శ్రీరామ రామ జయరామ రామ అంటు నినాదాలు చేస్తు భజన సంకీర్తనలతో పల్లకి సేవా కార్యక్రమం కన్నుల పండువగా నిర్వహించారు. పూజిత అక్షింతలను శ్రీరామాలయంలో భద్రపరిచారు. ఐదు రోజుల పాటు భజనలు, శ్రీరామనామ సంకీరన్తల తరువాత గ్రామంలోని ప్రతి ఇంటికి పూజిత అక్షింతలను వితరణ చేస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ వీరాంజనేయ భజన మండలి సభ్యులు, భక్తులు ప్రసాద్‌గౌడ్, టి,విజయకుమార్, జే.నర్సిములు, రాధక్రిష్ణరెడ్డి, హర్ష వర్ధన్‌రెడ్డి, మారుతి, రాజవర్ధన్‌రెడ్డి,బల్ల మల్లయ్య, యాలటి రాములు, తలారి రాములు, రమేష్ సాగర్, యం.నర్సిములు, యం, రాములు, ఆనంద్ సాగర్, బన్నూర్ మల్లేశం, కమ్మరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పాలన గ్రామసభలు సమర్థవంతంగా నిర్వహించాలి

బంట్వారం,డిసెంబర్ 27 (ప్రభాతవార్త) : న రాతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇందిరమ్మ రాజ్యాన్ని అందించాలనె సంకల్పంతో అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందించాలని సంకల్పించిందని, ఇందుకోసం నిర్వహించే 'ప్రజా పాలన గ్రామసభ'ల ం సమర్థవంతంగా నిర్వహించాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేశం పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ... నేటి నుండి ఆయా గ్రామాల్లో ప్రజా పాలన గ్రామసభలు నిర్వహించి ఆయా పథకాలకు లబ్ధిదారుల ం ఎంపిక చేస్తా రన్నారు. ఈ ప్రక్రియన ం అధికారులు ప్రజాప్రతినిధులు సమర్థవం తంగా నిర్వహించి, ప్రజలకు మెరుగైన పాలన అందించాలని ఆయన కోరారు. ప్రభుత్వం అందించే ఆరు గ్యారెంటీలలో ఇప్పటికే రెండు గ్యారెంటీల ం అమలు చేస్తుందని, మిగతా వాటికొరకు ఈ గ్రామ సభలన ం నిర్వహిస్తున్నారని చెప్పారు. అభయ హస్తం కింద మహాలక్ష్మి పథకం, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి పథకాల ం అందించడంతోపాటు చేయూత పథకం లో దివ్యాంగులు, వితంతు, గీత కార్మికులు, చేనేత, డయాలసిస్ బాధితులు, ఎయిడ్స్ వ్యాధిగ్ర స్తులు, బీడీ కార్మికులు, పైలేరియ బాధితులు, ఒంటరి మహిళ లాంటి వాటి కింద పింఛన్లు అందిం చడం జరుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు తమ దరఖాస్తు ఫారాలు సంబంధిత గ్రామం సభలలో అధికారులకు అందజేయాలని ఆయన తెలియజేశారు.

నేటి నుండి ప్రజా పాలన గ్రామసభలు

ఎంపీడీవో బాలయ్య

బంట్వారం,డిసెంబర్ 27 (ప్రభాతవార్త) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్న సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపిక కొరకు నిర్వహించే ప్రజాపాలన గ్రామసభలు నేటి న ండి ప్రారంభిస్తున్నట్లు ఎంపీడీవో బాలయ్య ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి రోజు మాల సోమవారం మద్వపూర్ గ్రామాల్లో నిర్వహించనుండగా, 29న యాచారం, బస్వాపూర్ గ్రామాల్లో, 30న సుల్తాన్‌పూర్, బొప్పునారం గ్రామాల్లో నిర్వహించగా, వచ్చే జనవరి 2న నాగ్వారం, మంగ్రాస్‌పల్లి గ్రామాల్లో గ్రామసభలు ఉంటాయన్నారు. అదేవిధంగా 3న బంట్వారం, రొంపల్లి గ్రామాల్లో, 4న సల్బత్తాపూర్, తొరుమామిడి, 5న న రారుల్లాపూర్ 6న నాగ్వారంతండాలో గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఈ గ్రామ సభలు ఆయా గ్రామాల ప్రజలు తమ సమస్యలతో దరఖాస్తులు చేసుకోవాలని ఆయన సూచించారు. ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు ఇతర ప్రజాప్రతినిధులు హాజరుకావాలని ఆయన కోరారు.

కొల్లం దేవాలయ అభివృద్ధికి కృషి

నూతనంగా బోరుబావి నిర్మాణానికి భూమి పూజ దృశ్యం

బంట్వారం,డిసెంబర్ 27 (ప్రభాతవార్త) : మండల కేంద్రంలోని కొల్లం దేవాలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేశం, పార్టీ నాయకుడు ఆలంపల్లి శ్రీనివాస్‌లు పేర్కొన్నారు. బుధవారం కొల్లం దేవాలయం వద్ద న రాతనంగా బోరుబావి తవ్వించేందుకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 15 ఏళ్లుగా ఈ దేవాలయం అభివృద్ధి చేయాలనె సంకల్పంతో తాము ఉన్నామన్నారు. అదే స్ఫూర్తితో నేడు దేవాలయ నిర్మాణానికి తమ వంతుగా కృషి చేస్తున్నామని చెప్పారు. ఈ నేపథ్యంలో భాగంగా జడ్పీ చైర్ పర్సన్ సునీత రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ల సహకారంతో ఇప్పటికే గ్రామంలో మూడు బోర్ల ం తవించామని వారు చెప్పారు. ఇవేకాక దేవాలయం వద్ద భక్తులు, పర్యటకుల కొరకు ఇతర సౌకర్యాల ం కల్పించేందుకుగాను తగిన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఇప్పటికే గుడి పునర్ నిర్మానాన్ని చేపట్టామని అతి త్వరలో దాన్ని పూర్తి చేస్తామని చెప్పుకొచ్చారు. ఇందుకు గ్రామస్తులు భక్తులు తమకు సహాయ సహకారాలు ఎల్లప్పుడు అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సిద్దిరాములు, ప్రభాకర్, సుల్తాన్‌పూర్ సర్పంచ్ నర్సిములు, వెంకటేషం, శేఖర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

స్టడీ సర్కిల్ డైరీని ఆవిష్కరించిన అసెంబ్లీ స్పీకర్

వికారాబాద్,డిసెంబర్ 27, ప్రభాతవార్త: పట్టణంలోని ఏకేఆర్ స్టడీ సర్కిల్ 2024 నూతన సంవత్సర డైరీని బుధవారం అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అధికారిక కార్యక్రమం నిర్వహించిన అనంతరం ఆయన డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రసా ద్‌కుమార్ మాట్లాడుతూ, కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో నిరుద్యోగుల కోసం ఉద్యోగాల నోటిఫికేషన్‌లు త్వరలోనే రాబోతుందని, జిల్లాలోని నిరుద్యోగులు అత్యధిక సంఖ్యలో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించేలా తర్ఫీదునివ్వాలని ఏకేఆర్ స్టడీ సర్కిల్ నిర్వాహకులకు సూచించారు. వికారాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ చిగుళ్ళపల్లి మంజుల, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, 31వ వార్డ్ కౌన్సిలర్ మాల గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

ఏకేఆర్ స్టడీ సర్కిల్ డైరీని ఆవిష్కరిస్తున్న అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

అందరూ బుద్ధుడిలా జీవించాలి : పత్రీజీ

ఏడో రోజుకు చేరిన పత్రీజీ ధ్యాన మహాయాగం

కడ్తాల్,డిసెంబరు 27 ప్రభాతవార్త : ప్రతి మనిషి ఒక బుద్ధుడిలాగా భయం లేకుండా ప్రతిక్షణం జీవించడం పత్రీజీ మన నుంచి కోరుకున్నారని పత్రీజీ చిన్నకూతురు, పీఎస్ఎస్ఎం గ్లోబల్ వ్యవస్థాపకురాలు పరిమళ పత్రీ అన్నారు. సత్యం తెలుసుకోవాలనే జిజ్ఞాస ఉన్నవాళ్లే పిఎస్ఎస్ఎంలోకి వస్తారని అన్నారు. ప్రతిక్షణం ఏ భావనతో ఉంటున్నామనే ఎరుకను కలిగి ఉండాలని సూచించారు. 2024లో పత్రీజీ మహిళా ధ్యాన మహాయాగం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ధ్యాన జగత్ మాసపత్రిక జనవరి 2024 ఎడిషన్, వోట్ ఫర్ వెజ్ వెబ్‌సైట్‌ను పరిమళ పత్రీ, పరిణిత పత్రీ పలువురు ధ్యానులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పత్రీజీ ఎక్కడ మొహమాటం లేకుండా సత్యాన్ని కఠోరంగా చెప్పేవాడని గుర్తు చేశారు. ది హైదరాబాద్ పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ ట్రస్టు ఛైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో కైలాసపురిలో నిర్వహిస్తున్న పత్రీజీ ధ్యాన మహాయాగం వేడుకలకు చలికి లెక్క చేయకుండా ఏడోరోజు ఉదయం 5 గం.ల నుంచి 8 వరకు నిర్వహిస్తున్న ప్రాత:కాల ధ్యానానికి వేలమంది పిరమిడ్ మాస్టర్లు హాజరయ్యారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న లక్షలాది ధ్యానులు హాజరై పత్రీజీ శక్తి స్థల్‌కు ధ్యానంతో నివాళులర్పిస్తున్నారు. ఈ సందర్భంగా హాజరైన ప్రముఖ హిందూ ధర్మ ప్రచారకులు రాధామనోహర్ ప్రవచనాలు ధ్యానుల్ని ఎంతగానో ఆకట్టుకున్నాయి. పిఎంసి ట్రస్టుచైర్మన్ దాట్ల హనుమంతరాజు, ఎండి బాలకృష్ణ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు నవకాంత్, గ్రీన్ రెవల్యూషన్ వ్యవస్థాపకురాలు లీలా లక్ష్మారెడ్డి, ఆనంద్, రాయ జగపతిరాజు, వాణి, మాధవి, కిషన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ధ్యాన జగత్ బుక్స్ ఆవిష్కరిస్తున్న ట్రస్టుచైర్మన్ విజయ భాస్కర్‌రెడ్డి,లీలా లక్ష్మారెడ్డి,ట్రస్టు సభ్యులు

అయ్యప్ప స్వామి దేవాలయంలో పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే, అన్నదాన ప్రభు శ్యాంసుందర్ రెడ్డి,తదితరులు

స్వాములకు అన్నదానం చేసిన మాజీ జడ్పిటిసి

నందిగామ డిసెంబరు27,ప్రభాతవార్త : కఠిన నియమాలతో దీక్ష చేస్తున్న అయ్యప్ప స్వాములకు అన్నదానం చేయడం మహా పుణ్యకార్యమని మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి అన్నారు.బుధవారం నందిగామ మండలంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో ఉమ్మడి మండలాల మాజీ జడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి స్వాములకు అన్నదానం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి పూజ కార్యక్రమంలో పాల్గొని అన్నదానాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....స్వాములకు అన్నదానం చేయడం గొప్ప విషయమన్నారు.ఆకలి తీర్చే అన్నదాన ప్రభువుల సేవలను సమాజం గుర్తిస్తుందన్నారు.ఈ సందర్భంగా అన్నదాన ప్రభు మామిడి శ్యాంసుందర్ రెడ్డిని ఆలయ కమిటీ నిర్వహకులు పూలమాల శాలువా వేసి సత్కరించారు. గురుస్వామిలు గిరీష్ నాయర్, హరీజీవన్,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జంగా నరసింహులు,ఎంపిటిసిలు చంద్రపాల్ రెడ్డి,కొమ్ము కృష్ణ,దేపల్లే కుమారస్వామి గౌడ్,జాండగూడెం సుదర్శన్ గౌడ్,శ్రీకాంత్ గౌడ్,తుమ్మల నరసింహులు యాదవ్,లింగం గౌడ్,నవీన్ చారి , నాగరాజు ,కృష్ణ ,మామిడి రాజేందర్ రెడ్డి,నాగరాజు,జెట్టావత్ లక్ష్మణ్ నాయక్,వడ్ల రాజు,పాండు మల్లేష్ యాదవ్,జాంగారీ రాములు ఆయా గ్రామాల నుండి వచ్చిన పలువురు అయ్యప్ప స్వాములు,అభిమానులు,భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీను అర్హులు సద్వినియోగం చేసుకోవాలి: చైర్మన్

✓ ఆరు గ్యారంటీ పథకాల దరఖాస్తు ఫారాలను ఆవిష్కరించిన చైర్మన్ బి. కొండల్‌రెడ్డి

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 27, ప్రభాత వార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారంటీ పథకాలను అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని చైర్మన్ బి. కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ కార్యాలయంలో ఆరు గ్యారంటీ పథకాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ నెల 28 నుండి ఆరు గ్యారంటీ పథకాలపై దరఖాస్తులు స్వీకరించే ప్రక్రియను సక్రమంగా నిర్వర్తించాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ప్రత్యేక కౌంటర్లు వార్డుల వారిగా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం ఆరు గ్యారంటీ పథకాల దరఖాస్తు ఫారాల పోస్టర్‌ను చైర్మన్ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ తో పాటు వైస్ చైర్మన్ రెడ్యానాయక్, కమిషనర్ పి. వేమన రెడ్డి, కౌన్సిలర్లు గొంగళ్ల మహేశ్, చింతల రాజశేఖర్, ఎస్. సాయిరెడ్డి, నాయకులు. నర్రి కాశయ్య, గోపాల్ రెడ్డి, మోటుపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి పంబరట్టు పూజల్లో ఎమ్మెల్యే

పంబరట్టు పూజ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే సిహెచ్. మల్లారెడ్డి తదితరులు

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 27, ప్రభాత వార్త: పోచారం గ్రామంలోని శ్రీ సర్వమంగళ సమేత స్ఫటిక లింగేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో బుధవారం శ్రీ అయ్యప్ప స్వామి మహాపడిపూజోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పాల్గొని శ్రీ అయ్యప్ప స్వామి మహాపడిపూజోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీ అయ్యప్ప స్వామి ఆశీస్సులు తెలంగాణ ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు. అయ్యప్ప స్వామి మలాధారణ ధరించిన భక్తులు స్వామివారికి నిత్యపూజలు చేయడం వారి భక్తికి నిదర్శనమని అన్నారు. ఈ సందర్భంగా నిర్వహకులు స్వామి వారిని గ్రామంలో ఊరేగించారు. అనంతరం స్వామివారికి పంబారట్టు పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. అన్నదాన కార్యక్రమాన్ని ఎస్‌వైఆర్ పౌండేషన్ చైర్మన్ సామల యాదిరెడ్డి, ప్రధాన కార్యదర్శి సామల సందీప్‌రెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డి, ఫీర్జాదీగూడ కార్పోరేషన్ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ రెడ్యానాయక్, కౌన్సిలర్లు మెట్టు బాల్‌రెడ్డి, బాలగోని వెంకటేశ్ గౌడ్, సింగిరెడ్డి సాయిరెడ్డి, సామల శ్రీలత బుచ్చిరెడ్డి, నాయకులు బి.జగన్‌మోహన్ రెడ్డి, ఆకిటి బాల్‌రెడ్డి, చెర్కు బద్రీనారాయణ గౌడ్, సింగిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, కృష్ణ అయ్యప్ప పాల్గొన్నారు.

ఒకే ఫారంలో 5పథకాలను దరఖాస్తు చేసుకోవాలి

కొత్తూర్, డిసెంబర్ 27, ప్రభాతవార్త : కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారంటి పథకాలలో ఒకే ఫారంలో 5పథకాలపై అప్లై చేసుకోవచ్చని ఎంపీపీ పిన్నింటి మధుసూదన్‌రెడ్డి తెలిపారు. కొత్తూర్ మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ పిన్నింటి మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాపాలన గ్రామసభల సన్నాహాక సమావేశం కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... డిసెంబర్ 28నుండి జనవరి 6వ తేది వరకు జరిగే ప్రజాపాలన కార్యక్రమంలో అధికారులు దరఖాస్తు ఫారాలను స్వీకరిస్తారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 6గ్యారంటిల్లో మహాలక్ష్మి, గృహజ్యోతి, రైతుభరోసా, చేయూత, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి దరఖాస్తుల స్వీకరిస్తామన్నారు. ఎవరు తొందరపడవద్దని గ్రామాల్లో వారం రోజుల పాటు దరఖాస్తులు స్వీకరించేందుకు అధికారులు సిద్దంగా ఉంటారన్నారు. జడ్పీటీసీ ఎమ్మె శ్రీలతసత్యనారాయణ, ఎంఎం డీవో శరత్‌చంద్రబాబు, తహసీల్దార్ జానకి, సీఐ శంకర్‌రెడ్డి, సర్పంచులు అంబటి ప్రభాకర్, వెంకట్‌రెడ్డి, సంతోష్‌నాయక్, సత్తయ్య, వడ్డే తులసమ్మబాలయ్య, మామిడి వసుంధరమ్మ, ఎంపీటీసీలు చింతకింది రాజేందర్‌గౌడ్, దేశాల అంజమ్మ, ఎంపీవో విజయలక్ష్మి ఉన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి

నేటి నుంచి ప్రజా పాలన దరఖాస్తులు స్వీకరణ : తహశీల్దార్

కోట్‌పల్లి,డిసెంబరు 27, ప్రభాతవార్త; ఈనెల 28 నుంచి జనవరి 6,తేది వరకు ప్రజాపాలన దరఖాస్తులు గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో తీసుకోవడంజరుగుతుందని తహశీల్దార్ ఆశాజ్యోతి అన్నారు. బుధవారం నాడు కోట్‌పల్లి మండల కేంద్రంలో అమె మాట్లాడారు. ప్రజా పాలన ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకోవడానికి ఏర్పాట్లు అన్ని సిద్ధం చేయడం జరిగిందన్నారు. ఇందులో 28న, ఎన్కెపల్లి గ్రామంలో ఉదయం, 8,గంటల నుంచి 12, గంటల వరకు, నాగసాన్‌పల్లి గ్రామంలో మధ్యాహ్నం 2, గంటల నుంచి సాయంత్రం 6, గంటల వరకు, అదే విధంగా ఇందుల్ గ్రామంలో ఉదయం 8, గంటల నుంచి 12, గంటల వరకు ఓగులాపూర్ గ్రామంలో మధ్యాహ్నం 2, గంటల నుంచి సాయంత్రం 6, గంటల వరకు, 29న, బీరోల్ గ్రామంలో ఉదయం 8, గంటల నుంచి 12, గంటల వరకు బార్వాద్‌తాండ మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 6, గంటల వరకు, అదే విధంగా అన్నాసాగర్ గ్రామంలో ఉదయం 8, గంటల నుంచి 12, గంటల వరకు బుగ్గాపూర్ గ్రామంలో మధ్యాహ్నం 2, గంటల నుంచి సాయంత్రం 6, గంటల వరకు 30న, జిన్నారం గ్రామంలో ఉదయం 8 గంటల నుంచి 12, గంటల వరకు కరీంపూర్ గ్రామంలో మధ్యాహ్నం 2, గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు అదే విధంగా లింగంపల్లి గ్రామంలో ఉదయం 8, గంటల నుంచి 12, గంటల వరకు, కంకణాలపల్లి గ్రాంలో మధ్యాహ్నం 2, గంటల నుంచి సాయంత్రం 6, గంటల వరకు జనవరి 2న, బార్వాద్ గ్రామంలో ఉదయం 8, గంటల నుంచి 12, గంటల వరకు మోత్కుపల్లి గ్రామంలో మధ్యాహ్నం, 2 గంటల నుంచి సాయంత్రం 6, గంటల వరకు అదే విధంగా కోట్‌పల్లి మండల కేంద్రంలో ఉదయం 8, గంటల నుంచి 12, గంటల వరకు కోత్తపల్లి గ్రామంలో మధ్యాహ్నం 2, గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జనవరి 3న, ఎన్నారం గ్రామంలో ఉదయం 8, గంటల నుంచి 12, గంటల వరకు రాంపూర్ గ్రామంలో మధ్యాహ్నం 2, గంటల నుంచి సాయంత్రం 6, గంటల వరకు ప్రజా పాలన దరఖాస్తులు ప్రతి గ్రామ పంచాయతీ కార్యాలయంలో తీసుకోవడం జరుగు తుందని ప్రజలందరు సహకరించి దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఈ దరఖాస్తులు తీసుకోవాడానికి టీం లీడర్‌హోదాగా తహశీల్దార్, ఆశాజ్యోతి, ఎంపీడీఓ లక్ష్మినారా యణలను నియమించడం జరిగిందన్నారు. ఈ ప్రజాపాలనలో కొత్త రేషన్‌కార్డుల కోసం మహాలక్ష్మి పథకం, రైతభరోసా పథకం, ఇందిరమ్మ ఇండ్లు పథకం, గృహ జ్యోతి పథకం, చేయూత పథకాలకు దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందని దరఖాస్తులు చేసుకునే లబ్దిదారులు ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, ఒక పాసు పోటోతో దరఖాస్తులు చేసుకోవాలని అమె పేర్కొన్నారు,

చెరువులో పడి మహిళ ఆత్మహత్య

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 27, ప్రభాత వార్త: కుటుంబ సభ్యుల మనస్పర్ధల కారణంగా గృహిణి చెరువులో పడి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన పోచారం ఐటీ కారిడార్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. సంఘటన వివరాలు పోచారం ఐటీ కారిడార్ పోలీస్‌స్టేషన్ సీఐ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. పోచారం సద్భావన టౌన్‌షిప్‌లో అద్దెకు ఎల్లంకి బాస్కర్ తన భార్య అయిన మృతురాలు లావణ్య (37)తో పాటు కూతురు శ్రీజ, అశ్విత్‌తో కలిసి నివాసం ఉంటున్నట్లు పోలీసులు తెలిపారు. బాస్కర్ నివాసం పెద్దపల్లి జిల్లా సుల్తాన్‌పూర్‌వాసిగా పోలీసులు తెలిపారు. మృ తురాలు కూతురు శ్రీజకు ఎంబీబీఎస్ కోర్సులో సీటు వచ్చింది. కాగా కూతురు శ్రీజ మూర్ఛరోగంతో నిత్యం భాదపడుతుండేది. దీంతో ఈ విషయమై మృతురాలు తన భర్త బాస్కర్‌తో అమ్మాయికి అనారోగ్యం ఉన్నందున డాక్టర్ కోర్సు చదివించడానికి ఇష్టపడలేదు. ఈ విషయం అమ్మాయికి చదువు వద్దని చెప్పింది. భార్య మాట వినిపించుకోకుండా భర్త కూతుర్ని ఎంబీబీఎస్ కోర్సులో చేర్పించాడు.ఈ విషయమై భార్యభర్తల మధ్యన మనస్పర్ధలు చోటుచేసుకున్నాయి. ఈ నెల 25న కుటుంబ సభ్యులందరు వేముల వాడ పుణ్యక్షేత్రానికి వెళ్లి 26 వ తేది రాత్రి ఇంటికి వచ్చి భోజనాలు చేసి పడుకున్నారు. తెల్లవారు జామున మూడు గంటలకు భర్త వాష్‌రూంకు యని లేచి చూడగా భర్య లావణ్య ఇంట్లో కనిపించలేదు. ఈ విషయమై ఆందోళనతో వెదకుచుండగా ఉదయం పోచారం చెరువులో శవమై కనిపించినట్లు పోలీసులు తెలిపారు. కుటుంబ సభ్యుల మధ్యన ఏర్పడిన మనస్పర్ధల కారణంగా మృతురాలు లావణ్య ఆత్మహత్యకు పాల్పడిందని పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోచారం ఐటీ కారిడార్ పోలీసులు తెలిపారు.

అయ్యప్ప స్వామి పూజలో పాల్గొన్న ఎంపీపీ

అయ్యప్ప స్వామి సన్నిదిలో ప్రత్యేక పూజలు చేస్తున్న ఎంపీపీ

కొత్తూర్, డిసెంబర్ 27, ప్రభాతవార్త : 41రోజులు దీక్ష చేసి ఇరుముడి కట్టుకుని అయ్యప్ప స్వామి దర్శనానికి శబరిమల బయలుదేరిన స్వాములకు, పూజలో పాల్గొన్న భక్తులకు కొత్తూర్ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్‌రెడ్డి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కొత్తూర్ మండలం మక్తగూడ గ్రామానికి చెందిన అయ్యప్ప స్వామి మాలధరించిన స్వాములు 41రోజులు దీక్ష చేపట్టి బుధవారం శబరిమల యాత్ర బయలుదేరారు. ఈకార్యక్రమానికి కొత్తూర్ ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి పాల్గొని ఆంజనేయస్వామి ఆలయంలో అయ్యప్ప స్వామి సన్నిదిలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... కార్తీకమాసంలో భక్తిశ్రద్ధలతో 41రోజులు అయ్యప్ప స్వామి భక్తులు పవిత్రంగా మాలలు వేసుకుని నిష్టగా పూజలు ఇరుముడితో శబరిమలకు బయలుదేరి అయ్యప్ప స్వామిని దర్శనం చేసుకుంటారు. అలాంటి పవిత్రమైన అయ్యప్ప స్వామి భక్తులకు అన్నదానం చేసి అవకాశం లభించడ ం శ్రీఅయ్యప్ప స్వామి ఆశీస్సులేనన్నారు. అయ్యప్ప స్వామి కరుణాకటాక్షంతో కొత్తూర్ మండల ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆయన అయ్యప్పస్వామి మనసారా కోరుకుంటున్నామన్నారు. మక్తగూడ సర్పంచ్ కాట్నా రాజు, ఎస్‌బిపల్లి సర్పంచ్ అంబటి ప్రభాకర్, శ్రీరాములు, మల్లేష్, దయానంద్‌గుప్తా, రాందాస్ నాయక్, వడ్డే శేఖర్, నరేష్, రాములు,సుధాకర్, గోపాల్, పాండు, గ్రామ పెద్దలు, అయ్యప్ప భక్తులు తదితరులు ఉన్నారు.

పుస్తె మట్టెలను పంపిణీ చేసిన మేడ్చల్ మాజీ ఎంపిపి పద్మా జగన్‌రెడ్డి

**మేడ్చల్, డిసెంబర్ 27. ప్రభాతవార్త ఃఃః

ఎమ్మెల్యేతో నందివనపర్తి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామస్థులు

ఎమ్మెల్యే మల్‌రెడ్డిని కలిసిన నందివనపర్తి కాంగ్రెస్ నాయకులు

యాచారం డిసెంబరు27,ప్రభాతవార్త : యాచారం మండలంలోని నందివనపర్తి గ్రామం సమన్వయంలో ఆదర్శవంతమైందని కాంగ్రెస్ పార్టీకి కంచుకోటాని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని నందివనపర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మాజీ ఎంపిపి రాచర్ల వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నేర్రే శ్రీశైలం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అభిమానులు అందరూ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మాజీ ఎంపిపి రాచర్ల వెంకటేశ్వర్లు పార్టీ గెలుపు కోసం చేసిన కృషి ఎంతో గొప్పదని అన్నారు.క్రమశిక్షణ పార్టీలో సమన్వయం ఎంతో గానో కష్టపడిన వారికి గుర్తింపు తప్పక ఉంటుందని తెలియ జేశారు.ప్రజాసంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి అర్హులైన లబ్దిదారులకే సంక్షేమందేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.మాజీ ఎంపిటిసి కొంగరి యాదగిరి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి చిత్రపటాన్ని గీసి ఆయనకు బహుకరించారు.ఎమ్మెల్యే ఆయనను అభినందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీని యర్ నాయకులు ముక్తాల యాదయ్య గౌడ్,ముడెడ్ల వెంకట్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి,నేరే భాష,ఎండి సాహెబ్ ,ఎండి సాజిద్, మల్లేపల్లి ప్రభాకర్,ముచ్చర్ల యాదగిరి,సలతన్ శేఖర్,సామ మధు కర్, ఎండి బాబర్,రతలవత్ సక్రు,చంద్రు పాల్గొన్నారు.

ప్రజా పాలనపై మేడ్చల్‌లో అవగాహన

మేడ్చల్ మండల పరిషత్ కార్యాలయంలో నిర్వయించిన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపిడిఓ పద్మావతి

మేడ్చల్, డిసెంబర్ 27. ప్రభాతవార్త ః ప్రభుత్వం చేపడుతున్న ప్రజా పాలన కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించాలని మేడ్చల్ ఎంపీడీఓ పద్మావతి కోరారు. మేడ్చల్ మండల పరిషత్ కార్యాలయంలో నేటి (28వ తేది) నుండి జనవరి 6వ తేదీ వరకు నిర్వహించే ప్రజా పాలన కార్యక్రమంలో బుధవారం ఎంపిపి రజితా రాజమల్లారెడ్డి అధ్యక్షతన అవగాహన కార్యక్రమాన్ని నిర్వయిం చారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమాన్ని గ్రామాల వారిగా నిర్వయిస్తున్నట్లు తెలిపారు. రెండు టీంలు ఏర్పాటు చేసి గ్రామాల్లో పర్యటించనున్నామని, ఉదయం 8 గంటల నుంచి మద్యాహ్నం 12 గంటల వరకు, మద్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ధరఖాస్తులు స్వీకరిస్తా మని చెప్పారు. ఈ నెల 28న (నేడు) మొదటి టీం బండమాదారం, రాయిలాపూర్, రెండో టీం మునీరాబాద్, 29న మొదటి టీం గౌడవెల్లి, రెండో టీం పూడూర్, 30న మొదటి టీం నూతన్‌కల్, మైసిరెడ్డిపల్లి, రెండో టీం రావల్‌కోల్, జనవరి 2న మొదటి టీం కోనాయిపల్లి, లింగాపూర్, రెండో టీం రాజబొల్లారం, 3న మొదటి టీం డబిల్‌పూర్, రెండో టీం ఎల్లంపేట్, 4న మొదటి టీం శ్రీరంగవరం, రెండో టీం సోమారం, సైదోనిగడ్డ తండ, 5న రెండో టీం రాజబొల్లారం తండాలో నిర్వయిస్తున్న పేర్కొన్నారు. జడ్పిటిసి శైలజా విజయనందెడ్డి, వైస్ ఎంపిపి వెంకటేష్, తహసీల్దార్ శైలజ, ఎంపీఓ రవి, ఏఓ అర్చన పాల్గొన్నారు.

నేటి నుంచి గ్రామాలలో ప్రజాపాలన గ్రామసభలు

ధారూర్ డిసెంబరు27,ప్రభాతవార్త : నేటి నుండి గ్రామ సభల ద్వారా ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తహసీల్దార్ భువనేశ్వర్ ,ఎంపిడివో చెన్నారెడ్డి తెలిపారు.మండల వ్యాప్తంగా 32 గ్రామపంచాయతీలు ఉండగా,అధికారులు రెండు టీమ్‌లుగా ఏర్పడి స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు.ఒక్కొక్క టీమ్‌లో 10మంది అధికారులు ఉన్నట్లు తెలిపారు.ఉదయం 8 గంటల నుంచి 12గంటల వరకు ఒక గ్రామం,మధ్యాహ్నం 12 గంటల నుంచి 6 గంటల వరకు మరో గ్రామానికి వెళ్లి ఫిర్యాదులు స్వీకరిస్తారని,గ్రామ సభ వద్దకు వచ్చిన ప్రతి ఒకరి వద్ద తీసుకుంటామని ప్రజలు ఎలాంటి ఆందోలన చెందవద్దని ఆయన సూచించారు.

ఆత్మీయ మిత్రునికి అశ్రునివాళి

-నవ్వుల సూరీడుకు శ్రద్ధాంజలి ఘటించిన ప్రముఖులు

నందిగామ డిసెంబరు27,ప్రభాతవార్త : తమ్మదుస్వభావి,తాను నమ్మిన వారిని ఎప్పుడూ నవ్విస్తూ ఆనందం పంచుకునే నవ్వుల సూరీడు నందిగామ మండల తాటిగడ్డ తండాకు చెందిన జెట్టావత్ సురేందర్ నాయక్ దినకర్మ బుధవారం సాయంత్రం అశ్రునాయనాల మధ్య సాగింది.అయ్యప్ప మాలధారణలో ఉండి రోడ్డు ప్రమాదంలో అకాలంలో మృతి చెందిన సురేందర్ నాయక్ దినకర్మంలో పలువురు స్నేహితులు ఆయన మరణాన్ని జీర్ణించుకోలేక కంటతడి పెట్టారు. అపర రాజకీయ మేధావి,అందరిని కలుపుకోని ప్రేమను పంచే సురేందర్ ఇక లేడు అంటే ఈ ప్రాంత వాసులు నమ్మలేకపో తున్నా రు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని పలువురు రాజకీయ ప్రము ఖులు,స్నేహితులు పుష్పాంజలి ఘటించారు.ఈ సర్పంచ్ జెటావత్ రాజు నాయక్,రామ్‌దాస్,జాంప తుల్చ,ఆనంద్,బిచ్చ నాయక్, తౌరియ,భగత్‌సింగ్,హీరు,లష్కర్,నరేష్,లక్ష్మణ్ నాయక్, గణేష్ శ్రీను నాయక్,గబ్రు నాయక్,పాండు,రూప్‌సింగ్ ,ఈట చందర్ ,శంకర్ నాయక్,పరశురాం,రవి,వినోద్ తదితరులు ఉన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

తలకొండపల్లి డిసెంబరు27,ప్రభాతవార్త : తలకొండపల్లి మండల కేంద్రంలో గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ కృష్ణ,సర్పంచ్ లలిత జ్యోతలు సాయిరాం డయాగ్నోస్టిక్ సెంటర్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ శేఖర్ యాదవ్,వార్డు మెంబర్ విఠల్,రమేష్, సత్యం, ప్రసాద్,సునీల్ సెట్,అనిల్ కుమార్,పద్మ గుట్ట ,మెకానిక్ వెంకటేష్ యాదవ్,మల్లేష్,ప్రకాష్ ,పాండు యాదవ్,అజీమ్, శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి అభయహస్తం(ఆరు గ్యారంటీలకు)దరఖాస్తుల స్వీకరణ

చేవెళ్ల గ్రామ సర్పంచ్ బండారు శైలజా ఆగిరెడ్డి.

చేవెళ్ల, డిసెంబర్ 27 ప్రభాతవార్త : నేటి నుంచి అభయహస్తం(ఆరు గ్యారంటీలకు) దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని చేవెళ్ల గ్రామ సర్పంచ్ శైలజా ఆగిరెడ్డి బుధవారం ఒక ప్రటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు పరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం వేగంగా అడుగులు ముందుకు వేస్తుందన్నారు. ఇప్పటికే రెండు గ్యారంటీలను అమలు పరచగా మహలక్ష్మి పథకంతో కలిపి మిగిలిన గ్యారంటీలకు నేటి నుంచి గ్రామ పంచాయతీలో దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు.గ్రామ పంచాయతీలో రెండు కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.నేటి నుంచి జనవరి 6వ తేది వరకు దరఖాస్తులను స్వీకరించనున్నామని పేర్కొన్నారు. కావున ప్రజలు ఈ మహత్తర పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

శరవేగంగా రోడ్డు పనులు

యాచారం డిసెంబరు27,ప్రభాతవార్త : ఫార్మాసిటీ ఏర్పడ్డ లేకపోయిన అభివృద్ధి ఆగదు.. ఫార్మాసిటీ ఆగిపోతే అభివృద్ధి అగుతుందనే వారికి భరోసా ఇచ్చే విధంగా రోడ్ల నిర్మాణం పనులు శరవేగంగా ప్రారంభంకానున్నాయి.ఫార్మాసిటీ రోడ్ల నిర్మాణం లో భూ నిర్వాసితులకు చెల్లించే పరిహారంలో వ్యత్యాసం ఉండడం వల్ల ఇన్ని రోజులు రోడ్డు పనులు నిలిచిపోయిన అసెంబ్లీ ఎన్నికల ముగిసిన వెంటనే రోడ్డు నిర్మాణానికి పనులు సాగుతున్నాయి.రోడ్డు నిర్మాణ పనులు చేసేందుకు సంబంధిత కాంట్రాక్టర్లు,నజ్దిక్ సింగారంలో రెండు ఎకరాల భూమిలో యంత్రాలు సంబంధించిన పరికరాలు వస్తువులు తీసుకువచ్చి రోడ్డు నిర్మాణ పనులకు సన్నాహాలు చేస్తున్నారు. నజ్దీక్ సింగారం మీర్జాన్ పెట్ మధ్యలో ఉన్న రోడ్డులో విద్యుత్ స్తంబాలు రోడ్డు మధ్యలో ఉండటం వల్ల రోడ్డు పనులు నిర్మాణానికి జాప్యం జుగుతుందని లేకుంటే ఇంతకు ముందే పూర్తయ్యదని సంబంధిత అధికారులు పేర్కొన్నారు.రూ.84.5 కోట్ల రహదారి మీర్ఖాన్ పేట్ నుండి యాచారం వరకు 40కోట్ల రూపాయల నిధులతో నందివనపర్తి నుండి మేడిపల్లి వరకు సుమారు 124 కోట్ల 50లక్షల రూపాయల వ్యయంతో భారీ ఎత్తున రోడ్డు నిర్మాణం కానుందని అధికారులు తెలియజేశారు. ఫార్మాసిటీ రద్దు అయి నిలిచిపోయిందని వచ్చిన వార్తలతో రియల్ వ్యాపారులు స్థానికులు ఎంతోమంది ధరలు తగ్గుతాయని నిరుత్సాహం పడ్డ వారికి రోడ్ల నిర్మాణం

రోడ్డు పనుల కోసం మిషన్లను సిద్ధంగా ఉంచిన దృశ్యం

చేపట్టడంతో వారికి భరోసా కలుగుతుందని స్థానికులు భావిస్తున్నారు.యాచారం కందూకురు కడ్తాల్ ,మాడ్గుల మండలాల పరిసర ప్రాంతాలలో ఎంతో విలువైన భూములు ఎన్నో వెంచర్లు ఏర్పడి ఇక్కడ కోట్లలో లావాదేవీలు జరిగాయి.ఎంతోమంది పెట్టుబడులు పెట్టారు.ఫార్మాసిటీ నిలిచిపోతుంది అనే తరుణంలో వారు ఎంతో దిగులు చెందుతున్నారని రోడ్ల నిర్మాణంతో క్షేత్రస్థాయిలో ప్రాథమిక అవసరాలైన మౌలిక వసతులు రోడ్లు విద్యుత్ నీటి సౌకర్యాలు నాణ్యత ఉండి సౌకర్యాలు అందు బాటులో ఉండడంతో అభివృద్ధి అనేది ఆగదని విశ్లేషకులు భావిస్తున్నారు.ఏ ప్రభుత్వం వచ్చినా అభివృద్ధిని ఆశిస్తారు. తప్ప ఎవరు ఆటంకం కలిగించరని అభివృ ద్ధి అనేది ఆగదని పలువరు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. ఫార్మాసిటీకి బదులుగా కాలుష్య రహిత కంపెనీలు తీసుకువచ్చే అవకాశం ఉందని భవిష్యత్తులో మరింత గొప్ప అభివృద్ధి జరగవచ్చని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

రాజకీయ కక్ష్యసాధింపుల కోసమే మాజీ ఎమ్మెల్యేపై అట్రాసిటీ కేసు

- పోటీ పడి అభివృద్ధి చేయాలి కాని అక్రమ కేసులేంటి..?

- ఇలాంటి తప్పుడు కేసులు పెడితే చూస్తూ.. ఊరుకోం

- బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సత్తు వెంకటరమణారెడ్డి

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సత్తు వెంకటరమణారెడ్డి, వైస్ చైర్మెన్ అకుల యాదగిరి తదితరులు

ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 27, ప్రభాతవార్త: ఇబ్రహీంపట్నం బిఆర్ఎస్ నేత, మాజి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డిపై రాజకీయంగా కక్ష్యసాధింపు కోసమే ఎమ్మెల్యే తన అనుచరులతో అట్రాసిటీ కేసులు పెట్టిస్తున్నారని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సత్తు వెంకటరమణారెడ్డి ఆరోపించారు. గతంలో జరిగిన అభివృద్ధిపై పోటీ పడి ఇప్పుడు అభివృద్ధి చేయాలి కాని ఇలాంటి అక్రమ కేసులు ఏంటని ప్రశ్నించారు. బుదవారం ఇబ్రహీంపట్నం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ వైస్ చైర్మెన్ అకుల యాదగిరి అధ్యక్షతన ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు సత్తు వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ... 14 ఏండ్లు నిర్విరామంగా ప్రజలకు న్యాయంగా సేవలందించిన వ్యక్తి మాజి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డిపై అక్రమ కేసులు పెట్టడం హేయమైన చర్యన్నారు. ఒక ఐఏఎస్ అధికారి జిల్లా కలెక్టర్‌పై కేసు నమోదు చేయాలంటే చీఫ్ సెక్రేటరి అనుమతులు తీసుకోని కేసులు నమోదు చేయాలి అదికాకుండ ఫిర్యాదుతో అట్రాసిటి కేసులు ఎలా పెడతారని పోలీసులను ప్రశ్నించారు. ఎమ్మెల్యేగా మల్‌రెడ్డి రంగారెడ్డిని గెలిపించింది అట్రాసిటీ కేసుల కోసమా ప్రజలు ఆలోచించాలన్నారు. ఈ అట్రాసిటీ కేసుపై పోలీసులు సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేసారు. మున్సిపల్ చైర్‌పర్సన్ తమ ప్రభుత్వంలో, తమ పార్టీలొ కొనసాగుతున్నప్పటికి అక్రమాలకు పాల్పడితే తాము చర్యలు తీసుకొవాలని అప్పుడు జరిగిన అవినీతిపై తమ పార్టీ కౌన్సిలర్లు ఫిర్యాదు చేసారన్నారు.చైర్‌పర్సన్‌కు అప్పటి కలెక్టర్ షోకాస్ నోటీస్ కూడ ఇచ్చారని చెప్పారు. చైర్‌పర్సన్ అవినీతికి పాల్పడకపోతే ఇప్పుడు వారి ప్రభుత్వమే ఉంది తాను ఏలాంటి అవినితికి పాల్పడలేదని నిర్దోషిగా బయటికి రావాలి కాని కక్ష్యసాధింపు చర్యలకు పాల్పడితే ఊరుకోమన్నారు. ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు..412 హామీలు అమలు చేయండి అని సూచించారు. మాజి ఎమ్మెల్యే, అప్పటి జిల్లా కలెక్టర్, అప్పటి మున్సిపల్ కమీషనర్, మాజి ఎమ్మెల్యే కొడుకుపై పెట్టిన అక్రమ కేసులు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ వైస్ చైర్మెన్ అకుల యాదగిరి మాట్లాడుతూ...చైర్‌పర్సన్‌పై ఉన్న అవినీతి మచ్చ పోవాలని మాజి ఎమ్మెల్యే, అప్పటి జిల్లా కలెక్టర్, అప్పటి మున్సిపల్ కమీషనర్, మాజి ఎమ్మెల్యే కొడుకుపై అట్రాసిటీ లాంటి అక్రమ కేసులకు మున్సిపల్ చైర్‌పర్సన్ కప్పరి స్రవంతి తెరలేపారని ఆరోపించారు. ఎస్సి జనరల్ స్థానంలో మహిళను నిలబెట్టి గెలిపించి మున్సిపాలిటీకి చైర్‌పర్సన్ చేసిన ఘనత మాజి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డిదని అన్నారు. ఇబ్రహీంపట్నం ఎలా అభివృద్ధి చేయాలని ఆలోచించాలని సూచించారు. అక్రమ కేసులు ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ సుల్తాన్, కౌన్సిలర్లు జగన్, మోహన్ నాయక్, యాచారం సుజాత రవీందర్, నాయకులు కొండ్రు రాంబాబు, ఆకుల సురేష్, జెర్కోని రాజు, మైసయ్య తదితరులున్నారు.

నేటి నుండే ప్రజాపాలన కార్యక్రమం షురూ

- మండలంలో రోజు రెండు లేదా మూడు గ్రామాలో ప్రజాపాలన కార్యక్రమం

- ఆరు గ్యారంటీలకు ఒకే దరఖాస్తు

- ప్రతి వంద కుటుంబాలకు ఒక అధికారి నియామకం

అధికారులకు ప్రజాపాలన కార్యక్రమంపై అవగాహన కల్పిస్తున్న ఇబ్రహీంపట్నం ఎంపిడిఓ వెంకటమ్మ, మంచాల ఎంపిడిఓ శ్రీనివాస్

ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 27, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మరంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమం నేడు ప్రారంభం కానుంది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని కల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలకు సంబం ధించి ప్రజలనుండి దరఖాస్తులు తీసుకొనున్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఆరుగ్యారంటీలు మహాలక్ష్మి, రైతు బరోస, గ్రుహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత, యువ వికాసం అన్నింటికి ఒకే దరఖాస్తు తీసుకొను న్నారు. ఇందు కోసం మండల, మున్సిపాలిటీలో అధికారులు ఇప్పటికే ఏర్పాట్ల పూర్తి చేసారు. మండలాల్లో ప్రతి గ్రామంలో ఒక రోజు, ప్రతి వంద కుటుంబాలకు ఒక అధికారిని నియమించి దరఖాస్తులు తీసుకొనున్నారు. మున్సిపాలిటీలో ప్రతి వార్డులో ప్రతి వంద కుటుంబాలకు ఒక అధికారిని నియవమించి దరఖాస్తులు తీసుకొనున్నారు. ఈ ఆరు గ్రామంటీలే కాకుండ రేషన్ కార్డు, తదితర సమస్యలకు సంబం ధించి దరఖాస్తులు కూడ తీసుకోనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ కార్యక్రమం నెటి నుండి జనవరి 6 వరకు జరుగుతుంది. ఇందులో ఈ నెల 31, జనవరి 1న సెలవు ఉండనున్నట్లు అధికారులు తెలిపారు.

అవగాహన కార్యక్రమాలు..

రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మ రంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమానికి సంబంధిం చి ప్రత్యేక అధికారులు, ప్రజాప్రతినిధులకు, అధికా రులకు బుదవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఇబ్రహీంపట్నం ఎంపిపి కృపేష్ అధ్యక్షతన, ఎంపిడిఓ వెంకటమ్మ ప్రజాప్రతినిధులకు, అధికారులకు ఆరు గ్యారంటీలపై అవగాహన కల్పించారు.మంచాల మండలంలో ఎంపిపి నర్మద అధ్యక్షతన, ఎంపిడిఓ శ్రీనివాస్ ప్రజాప్రతినిధులకు, అధికారులకు అవగా హన కల్పించారు.ఈ ప్రజాపాలన కార్యక్రమం ఎంపి డిఓ, తహసీల్దార్‌లు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో ఇలా..

ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమం ఈనెల 28 నుండి జనవరి 4వ తేది వరకు ప్రతి రోజు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు జరుతుందని కమీషనర్ రవీంద్రసాగర్ తెలి పారు. జనవరి 5,6వ తేదీన మున్సిపాలిటీ కార్యాల యంలో దరఖాస్తులు స్వీకరించనున్నట్లు చెప్పారు. ప్రతి వార్డులో దరఖాస్తుల స్వీకరణకు కౌంటర్ ఏర్పాటు చేసినట్లు మహిళలకు, పురుషులకు విధిగా క్యూలైన్లు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఒక్కొ కుటుంబానికి ఒక దరఖాస్తు మాత్రమే స్వీకరించనున్నట్లు దరఖాస్తు చేయడానికి తెల్ల రేషన్ కార్డు ఉన్నవారు ఆర్హులని చెప్పారు. దరఖాస్తుకు ఓక పాస్ ఫోటో, రేషన్ కార్డు, ఆధార్ కార్డు ఉంటే సరిపోతుందని ఆరు గ్యారంటీలకు ఒకే దరఖాస్తు అని తెలిపారు. ఇబ్రహీంపట్నం మండలంలో తేదీల వారిగా ప్రజాపాలన కార్యక్రమం 28 దండుమైలారం, రాయపోల్, 29 ఎలిమినేడు, పోచారం, 30 పోల్కంపల్లి, నాగన్‌పల్లి 2-01-2024 ఉప్పరిగూడ, కర్ణంగూడ, చర్లపటేల్ గూడ 3 కప్ప ప హడ్, ముకునూర్, తుర్కగూడ 04 తులేకలాన్, నెర్రపల్లి మంచాల మండలంలో తేదీల వారిగా ప్రజాపాలన కార్యక్రమం..

28-12-2023 ఆరుట్ల, పిసి తాండ, 29, మంచాల మండల కేంద్రం, 30 లోయపల్లి, ఆంబోత్ తాండ, 02-01-2024 బండలేమూర్, చెన్నారెడ్డి గూడ, ఆగపల్లి, కాగజ్‌ఘాట్, తిప్పాయిగూడ, చిత్తాపూ ర్ 03 బోడకొండ, ఎల్లమ్మతాండ, తాళ్ల పల్లిగూడ లిం గంపల్లి, దాద్‌పల్లి, చీదేడ్ 04జాపాల్. అస్మత్‌పూర్, రంగాపూర్ నోముల, సత్తితాండ, కొర్రవాని తాండ.

ప్రజాపాలన సమర్ధవంతంగా నిర్వహిద్దాం

ప్రజాపాలన కార్యక్రమం అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న కృష్ణన్

కొడంగల్,డిసెంబర్ 27ప్రభాతవార్త రాష్ట్ర ప్రభుత్వం ప్రటించిన 6 గ్యారెంటీల అమలులో భాగంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని అధికారులు సమర్ధవంతంగా నిర్వహించాలని డీఆర్‌డీఏ పీడీ కృష్ణన్ సూచించారు.బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజాపాలన కార్యక్రమంపై అధికారులకు అవగా హన కార్యక్రమాన్ని నిర్వహించారు.ముందుగా ఆయా శాఖల అధికారులు మాట్లాడుతు ప్రజాపాలన కార్యక్రమంపై సలహాలు,సూచనలు చేశారు.అనంతరం పీడీ మాట్లాడుతు ప్రజాపాలన కార్యక్రమాన్ని బాధ్యతాయుతంగా నిర్వహించే విధంగా సంభందిత ప్రత్యేకాధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.అర్హులైన ప్రతి లబ్దిదారుల నుంచి ధరఖాస్తులు స్వీకరించే విధంగా ముందస్తు ప్రక్రియ చేపట్టాలని తెలిపారు.గురువారం నుంచి ప్రజాపాలన కార్యక్రమం ప్రారంభం కానున్న నేపథ్యంలో వచ్చే సంవత్సరం జనవరి 6వ తేది వరకు కార్యక్రమం కొనసాగు తుందన్నారు.గ్రామపంచాయతీల వారిగా నిర్వహించాల్సిన ప్రజాపాలన కార్యక్రమానికి సంభందించి పూర్తిస్థాయి సమాచారం అందించడం జరిగిందన్నారు. టీంలను ఏ విధంగా ఏర్పాటు చేసుకోవాలనే అంశాలపై అధికారులతో చర్చించారు.ప్రతి 100 ఇండ్లకు సంభందించి ఓ అధికారిని ఏర్పాటు చేసి ప్రజా పాలనలో నిర్వహించే గ్రామసభకు ఒకరోజు ముందుగానే ధరఖాస్తులను ఇంటింటికి అందించాలని తెలిపారు.పూర్తి చేసిన ధరఖాస్తులను లబ్దిదారుల నుంచి గ్రామసభలో స్వీకరించాల్సి ఉంటుందన్నారు.అలాగే దూర ప్రాంతాల్లో ఉండే లబ్దిదారులకు సంభందించి ముందస్తుగా సమాచారం అందించడంతో పాటు ధరఖాస్తులను లబ్దిదారుల నుంచిముందస్తుగానే సేకరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ధరఖాస్తుల స్వీకరణకు ప్రత్యేకంగా కౌంటర్‌లను ఏర్పాటు చేసుకోవాలని, లబ్దిదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ధరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించారు.స్వీకరించిన ధరఖాస్తులు ఎప్పటికప్పుడు అన్‌లైన్‌లో పొందుపర్చడం జరుగుతుందన్నారు.ప్రజాపాలన నిర్వహణకు సంభందించి మూడు రోజుల ముందుగా గ్రామాల్లో దండోరా వేయించడంతో పాటు ముమ్మరంగా ప్రచారం నిర్వహించాలని తెలిపారు.విద్యుత్,మిషన్ భగీరథ తదితర వాటికి సంభందించిన సమస్యల ధరఖాస్తులు అందిస్తే స్వీకరించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోదరుడు తిరుపతిరెడ్డి,మున్సిపల్ చేర్మేన్ జగదీశ్వర్‌రెడ్డి,దౌల్తాబాద్ ఎంపీపీ పటేల్ విజయ్‌కుమార్,జడ్పీటీసీ కోట్ల మహిపాల్,ఎంపీడీఓ పాండు,తహశీల్దార్ విజయ్‌కుమార్,అటవీశాఖ డీఎఫ్ఓ జ్ఞానేశ్వర్,వ్యవసాయాధికారి శంకర్‌లతో పాటు ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం ప్రకటించిన 6 గా ్యరెంటీల అమలులో భాగంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్ అన్నారు.బుధవారం మధ్యాహ్నం స్థానిక ఎంపీడీఓ కార్యలయంలో ఏర్పాటు చేసిన మండల ప్రజాప్రతినిధులు అధికారులతో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఎంపీపీ మాట్లాడారు.ప్రజాపాలన కార్యక్రమంపై అధికారులు ప్రతి అబ్దిదారుడి నుంచి ధరఖాస్తులు స్వీకరించాలని సూచించారు.కార్యక్రమంలో ఎంపీడీఓ పాండు,తహశీల్దార్ విజయ్‌కుమార్,ఏఓ బాలాజీప్రసాద్‌లతో పాటు ఆయా గ్రామాల సర్పంచ్‌లు,ఎంపీటీసీలు,ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్

సర్పంచ్‌ల పదవీకాలం పొడిగించాలి

తక్కలపల్లి సర్పంచ్ కంబాలపల్లి సంతోష్

యాచారం డిసెంబరు27,ప్రభాతవార్త : సర్పంచ్‌ల పదవీకాలం పెంచాలని తక్కెరపల్లి సర్పంచ్ కంబాలపల్లి సంతోష డిమాండ్ చేశారు.బుధవారం యాచారం మండల కేంద్రంలో సర్పంచ్ విలే కరుల సమావేశంలో మాట్లాడుతూ....దేశానికి పెట్టుకొమ్మలైన గాయాలలో ఆరోగ్యభరితమైన వాతావరణ ఏర్పాటులో గ్రామా భివృద్ధిలో ,ఆర్థికాభివృద్ధి పెంపులో కీలక భూమిక పోషిస్తున్న సర్పంచ్‌లు,పాలకవర్గం అన్ని అన్నారు.వారి పనితీరును దృష్టిలో ఉంచుకొని సమాలోచిత నిర్ణయం తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం తరపున రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నా మని అన్నారు.గడిచిన సంవత్సరాలలో ఫీబ్రవరి 2వ తేది 2019 రోజుల ప్రమాణసీకారం చేసిన ప్రస్తుతం సర్పంచ్‌లు 8 నెలలు సమయం వరకు చెక్‌పవర్‌లేక ఎదుర్కొన్న ఇబ్బందులు రాష్ట్రం వ్యాప్తంగా అందిరికి విధితమే ,అభివృద్ధి కుంటు పడకుండా ఉండలంటే సర్పంచ్‌ల పదవి కాలం పెంచి సమగ్రవంతమైన నిధులు కేటాయించాలని కోర్కారు.

కొంగరకలాన్‌కు కేంద్ర మంత్రులు రాక

ఆదిభట్ల డిసెంబరు27,ప్రభాతవార్త : రంగారెడ్డి జిల్లాకు డిసెంబరు 28న కేంద్ర మంత్రులు రానున్నారు.రంగారెడ్డి జిల్లాలోని ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలో గల్ల కొంగరకలాన్ వద్ద ఈనెల 28న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ,కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అధ్యక్షతన జరిగే రాష్ట్ర స్థాయి ముఖ్యకార్యకర్తల సమావేశం జరగనుంది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా పాల్గొంటున్నారు.ఈ కార్యక్రమానికి దాదాపు 1000నుంచి 1200మంది వరకు ముఖ్యమైన నాయకులు హాజరవుతారని అంచనా వేశారు.గురువారం ఉ